ఘనంగా పదవ వార్షికోత్సవం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరంలోని అక్కాయపల్లె నాగిరెడ్డి వీధిలో ఉన్న సాయిబాబా మందిరంలో సోమవారం ఆలయ వ్యవస్థాపకుడు నాగిరెడ్డి ఆధ్వర్యంలో 10వ వార్షికోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పొన్నోలు రాంప్రసాద్ రెడ్డి బుజ్జి ఆయన సతీమణి పొన్నోలు సుమిత్ర రెడ్డిలు హాజరై వారు మాట్లాడుతూ ఈ ఆలయం 2013 ఫిబ్రవరి 20వ తేదీన ప్రారంభించారని చుట్టుపక్కల ప్రాంతాల నుండి ఈ సాయిబాబా మందిరంకు వచ్చి ప్రార్థనలు చేసుకునే వారన్నారు. ఎంతోమంది భక్తితో సాయిబాబాను కొలిచేవారు. అనంతరం 10వ వార్షికోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ పెద్దలు సాయిబాబా విద్యాసంస్థల అధినేత ఎం.వి రామచంద్రారెడ్డి, వెంకట్రెడ్డి, మైసూరా రెడ్డి, గంగా రౌత్, అనిల్, స్థానికులు పాల్గొన్నారు.

రామ్‌గోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయండి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని చెమ్ము మీయ పేట, విష్ణు విద్యా మందిర్ స్కూల్ బుగ్గలేటి పల్లెలో ఉన్న ఉపాధ్యాయులను కలిసి ఓటును అభ్యర్థించినట్లు తెలిపారు. అలాగే నబికోట, కాగితాల పెంట, అక్కాయ పల్లి, రవీంద్ర నగర్‌లో ఇంటింటా ప్రచారం చేస్తూ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి రామ్ గోపాల్ రెడ్డికి మద్దతుగా సోమవారం తెలుగుదేశం పార్టీ నాయకులు చెమ్ము మియాపేట మాజీ సర్పంచ్ పొన్నోలు రాంప్రసాద్ రెడ్డి (బుజ్జి) సతీమణి సుమిత్ర రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే పూర్వ వైభవం పరిపాలన వస్తుందని ప్రతి ఓటర్కు వివరించారు. మీ మొదటి ప్రాధాన్యత ఓటు టిడిపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అయిన భూమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టబద్ధుల ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో రాజా, బాలాజీ, శివరాం రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రమాణస్వీకారంలో కాంగ్రెస్ పార్టీ ప్రొద్దుటూరు నాయకులు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కడప జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రమాణస్వీకారానికి అధిష్టాణం పిలుపుమేరకు సోమవారం ప్రొద్దుటూరు ఇంచార్జ్ పీఎమ్‌డీ నజీర్ ఆహ్మద్‌తో పాటు స్టేట్ మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ రఫీతో ఖాన్ దస్తగిరితో పాటు ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా పూల నజీర్‌ఆహ్మద్‌ను స్టేట్ మీడియా చైర్మెన్ డా.తులసీరెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవం తీసుకువచ్చి ప్రొద్దుటూరులో ఎమ్మెల్యేగా కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని, అన్ని శక్తులు పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.

మద్దతు ధరతో రైతులకు ఆర్థిక ప్రయోజనం

విశాలాంధ్ర- యర్రగుంట్ల : రబీ సీజన్‌లో రైతాంగం పండించిన బుడ్డ శనగలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.5335గా మద్ద తు ధర ప్రకటించడం ద్వారా కర్షకులకు ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని ఎర్రగుంట్ల మండల పరిషత్ ఉపాధ్యక్షులు మల్లు వెంకటమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఇక్కడ విలేకరులతో ఆయన మాట్లాడుతూ బహిరంగ మార్కెట్‌లో క్వింటా బుడ్డశనగల ధర రూ.4500లుగా ఉందని గుర్తుచేశారు. వ్యవసాయ రంగంలో సాగు ఖర్చులు విపరీతంగా పెరిగిన కారణంగా రైతులను ఆదుకోవాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే డా.మూలె సుధీర్‌రెడ్డి చొరవతో ఎర్రగుంట్ల మార్కెట్ యార్డు ఆవరణలో బుడ్డశనగల సేకరణ కేంద్రం ఏర్పాటైందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అయితే గతంలో జరిగిన తప్పిదాలు పునరావృతం కాకుండా కొనుగోలు కేంద్రం నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని అక్రమాలకు అవకాశం ఇవ్వరాదని ఆయన సూచించారు. ప్రభుత్వం సదుద్దేశ్యంతో కల్పించిన ఈ అవకాశం ద్వారా రైతులకు ప్రయోజనం చేకూర్చాలని ఆయన కోరారు.

విద్యార్థికి సర్టిఫికెట్, గోల్డ్‌మెడల్ బహూకరణ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : స్థానిక గురుకుల్ విద్యాపీఠ్ హైస్కూల్‌లో జరిగిన అభినందన సభలో ఫిబ్రవరి 11, 12వ తేదీల్లో జిల్లా స్థాయిలో నిర్వహించిన టేక్వాండో ఛాంపియన్ షిప్ 2023 సౌత్‌జోన్ పోటీల నందు స్థానిక పాఠశాల 7వ తరగతి విద్యార్థి ఎంసివి అభిరామ్‌కు సర్టిఫికెట్‌తో పాటు గోల్డ్‌మెడల్, అండర్-14 పోటీల నందు సర్టిఫికెట్‌తో పాటు సిల్వర్‌మెడల్ బహూకరించారు. అంతేకా కుండా సబ్ జూనియర్ గర్ల్స్ యందు పాఠశాల 5వతరగతి విద్యార్థిని డి.గాయత్రికి సర్టిఫికెట్‌తో పాటు సిల్వర్ మెడల్‌ను బహూకరించారు. ఈ అభినందన సభలో ముఖ్యఅతిథులుగా స్థానిక చిన్నచౌకు పోలీసుస్టేషన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ షేక్ రోషన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏవీఆర్ విద్యాసంస్థల చైర్మన్ ఎ.వెంకటేశ్వర్లు, పాఠశాల డైరెక్టర్ ఎ.వీరకుమారి, వివేకానంద, పల్లవి పాల్గొన్నారు.

ఇంటి వద్దకే వైద్యం

విశాలాంధ్ర-కాశినాయన : నరసాపురం సెక్రటేరియట్ పరిధిలోని నరసన్నపల్లి గ్రామంలో వైద్యాధి కారి ప్రశాంతి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో 67మందికి వైద్యసేవలు అందించి మందులు ఇవ్వడం జరిగింది. 5మంది గర్భిణీ స్త్రీలకు, 7మంది బాలింతలకు, 4రు చిన్న పిల్లలకు రక్తపరీక్ష లు చేసి రక్తహీనత వున్నగర్భిణీ స్త్రీలకు, బాలింత లకు ఐరన్, క్యాల్షియమ్ మాత్రలు ఇవ్వడం జరిగింది. రక్త హీనత వున్నచిన్న పిల్లలకు ఐరన్ సిరఫ్ ఇవ్వడం జరిగింది. షుగర్, బీపి, గ్యాస్ట్రిక్ ప్రాబ్లమ్ వున్నవారికి మందులు ఇచ్చారు. ఈ కాన్సెప్ట్ లో 14రకాల పరీక్షలు, 67రకాల మందులు అందుబాటులో ఉన్నాయని, వ్యాధులతో బాధ పడుతున్న పేషెంట్స్ ఈ కాన్సెప్ట్ లో పాల్గొని వైద్యం పొందాలని నరసాపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి ప్రశాంతి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దీర్ఘ కాళికజబ్బులతో బాధ పడే వారు, ఆరోగ్యశ్రీ కార్యక్రమం లో చికిత్స పొందిన వారి వివరాలు రికార్డు చేసి ఉంచాలని సచివాలయం ఏ యన్ యమ్ హరితకు తెలిపారు. నరసన్న పల్లి, పిట్టిగుంట గ్రామాల లో 67మందికి వైద్యం అందించ డం జరిగింది. జలుబు, దగ్గు, జ్వరం, వళ్ళు నొప్పులు, అలర్జీ వున్నవారికి మందులు ఇవ్వడం జరిగిందని అబ్సర్ వర్ చంద్రశేఖర్, సిహెచ్ఓ శ్రీనాథ్తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల ఆరోగ్యవిస్తరణ అధికారులు శ్రీనివాసరెడ్డి, సుబ్బరాయుడు, బాలయ్య, అబ్సర్వర్చంద్రశేఖర్, సి హెచ్ ఓ శ్రీనాథ్, సచివాలయం ఏయన్‌యమ్స్ హరిత, వెంకటరవణమ్మ, పాల్గొన్నారు.

అక్రమణల తొలగింపులో బాధ్యతగా వ్యవహరించాలి: ఎంపిపి

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండల కేంద్రం లోని పరిధిలోనే స్థానిక ఐదు రోడ్ల కూడా నుండి రోడ్లకు ఇరువైపుల ఉన్న బంకులు ఆక్రమణకు గురవుతున్నాయని వాటిని తొలగించేందుకు అధికారులు బంకుల యాజమాన్యాలకు నోటీసులు జారీ చేయాలని మండల అధ్యక్షులు, చిలేకాంపల్లె వీర నారాయణ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి, వెంగముని రెడ్డి పంచాయతీరాజ్ శాఖ, యు పిఆర్‌డి, జాన్ కెనాడి, పంచాయతీ కార్యదర్శితో సమస్య వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన బ్రహ్మంగారిమఠం అభివృద్ధి కొరకు అందరు సహకరించాలని గతంలో అందరు సహకరించి రోడ్లపైనున్న అక్రమాలను తొలగించేందుకు అందరు సహకరించారని మళ్ళీ రోజుకు రోజుకు అంగళ్లు ముందుకు వస్తున్నాయని వాటి తొలగించేందుకు పంచాయతీరాజ్ శాఖ నోటీసులు జారీ చేసి అక్రమాలను తొలగించేందుకు అందరు సహకరించాలని అధికారులకు ఆయన సూచించారు. అదేవిధంగా ప్రతి సోమవారం గ్రీవెన్స్ సందర్భంగా ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా చూడాలని ఆయనకు సూచించారు.అదేవిధంగా నాడు నేడు జరుగుతున్న పనులపై ఆరా తీశారు. అతిత్వరలో జరుగుతున్న పదో తరగతి పరీక్షలలో విద్యార్థులకు ఆటంకాలకు లేకుండా చూడాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వెంగమునిరెడ్డి, యుపిఆర్‌డి, జాన్ కెనాడి, వైఎస్ఆర్సిపి, కార్యకర్తలు, శీలం రామగురివి రెడ్డి, సుబ్బారెడ్డి, బైరి రమణారెడ్డి, నాగార్జున నాయుడు తదితరులు పాల్గొన్నారు.

యేసురత్నం నియామకంపై హర్షం

విశాలాంధ్ర- వేంపల్లె: ఎమ్మెల్సీ పదవుల్లో గుంటూరు కు చెందిన ఏసు రత్నంకు సముచిత స్థానం కల్పించడం పట్ల వడియరాజుల సంఘం అధ్యక్షుడు మల్లె సంటెన్న హర్షం వ్యక్తంచేశారు. ఆయన మాట్లాడుతూ బీసీలకు పెద్ద పీట వేస్తూ వడియ రాజుల కులస్థులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి,అలాగే ఛైర్మన్, డైరెక్టర్ల పదవులు కల్పించిన ఘనత సీఎం జగన్‌కు దక్కిందన్నారు. ఎల్లవేళలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి వడియరాజులందరూ అండగా ఉంటామని చెప్పారు. ఎమ్మెల్సీ పదవుల్లో తమ కులానికి సంబంధించిన వ్యక్తికి కేటాయించడం ఎంతో శుభపరిణామన్నారు. అంతేకాకుండా వైఎస్ఆర్సీపి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష అన్నారు.

వైసీపీ అభ్యర్థి రవీంద్రారెడ్డి గెలుపునకు కృషి

విశాలాంధ్ర-పులివెందుల: పశ్చిమ రాయలసీమ నియోజకవర్గ పట్టభద్రుల శాసన మండలి వైసీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి గెలుపునకు కృషి చేస్తున్నట్లు 22వ వార్డు కౌన్సిలరు లక్ష్మీభార్గవి, పౌరసరఫరాలశాఖ రాష్ట్ర డైరెక్టరు హాలు గంగాధర్‌రెడ్డిలు వెల్లడించారు. శాసన మండలి ఎన్నికల ప్రక్రియలో భాగంగా వారు సోమవారం మారుతీ థియేటర్ ప్రాంతంలో ప్రచారం నిర్వహించారు. రవీంద్రారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలంటూ వారు ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టభద్రులు, అలాగే ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంపై రవీంద్రారెడ్డికి సరైన అవగాహన ఉందన్నారు. వీరి పరిష్కారం కోసం రవీంద్రారెడ్డి కృషి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి జగన్ ఉన్నతాలోచనతో రవీంద్రారెడ్డిని ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేయగా, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఆయన అభ్యర్థిత్వాన్ని బలపరిచారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తున్న వైసీపీ ప్రభుత్వం పట్ల ప్రజల్లో ఎలాంటి వ్యతిరేకలేదన్నారు. జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే వైసీపీ అభ్యర్థుల విజయానికి దోహదపడతాయన్నారు. భారీ మెజారిటితో రవీంద్రారెడ్డి గెలుపు ఖాయమని వారు ధీమా వ్యక్తంచేశారు. ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో వైసీపీ నాయకులు రమేష్, అరుణ్, సోము, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ నేపథ్య అభ్యర్థులను గెలిపించండి : సీపీఐ

విశాలాంధ్ర- బద్వేల్ : ఈ ఏడాది మార్చి మాసంలో జరగనున్న శాసనమండలి ఎన్నికలకు పశ్చిమ రాయల సీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డిని, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజుని గెలిపించి శాసనమండలిలో ప్రజా గొంతుకను వినిపించాలని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి విద్యార్థి సంఘ నేతగా సమస్యలపై ఉద్యమిస్తూ, ప్రభుత్వ ఉపాధ్యాయునిగా 28 ఏళ్లపాటు పనిచేసి, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నేతగా ఎదిగి అన్ని రకాల మేనేజ్మెంట్లకు చెందిన అధ్యాపకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ఎనలేని పోరాటాలు కొనసాగించి, ఎవరు అధికారంలో ఉన్న తటస్థంగా నిర్మాణాత్మకంగా ఉంటూనే నిర్మొహమాటంగా ఉపాధ్యాయ సమస్యలను ఎత్తి చూపగల ధైర్యశాలి కత్తి నరసింహారెడ్డి మరి ఇలాంటి ప్రజా ఉద్యమ నేతలను మరోసారి శాసనమండలిలో గళం వినిపించడానికి ఈ ఏడాది మార్చి నెలలో జరగబోయే పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎలక్షన్లో కత్తి నరసింహారెడ్డికి ఓటు వేసి భవిష్యత్తు కర్తవ్యానికి పునాదిగా నిలవాలన్నారు. అదేవిధంగా పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎలక్షన్లో పట్టభద్రుల అభ్యర్థిగా పోతుల నాగరాజు పోటీ చేస్తున్నారు. వారు కూడా సామాజిక ఉద్యమ నేత విద్యార్థి దశ నుంచే అనేక పోరాటాలు నిర్వహించి, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి జైలు జీవితాలు గడిపిన ఉద్యమ నాయకుడు గత 32 సంవత్సరాలుగా అనేక ప్రజా ఉద్యమాలలో భాగస్వాములై ప్రజా ఉద్యమాల నిబద్ధతుడుగా ప్రభుత్వ ఉపాధ్యాయ వృత్తిని సైతం వదులుకుని సామాజిక పోరాటానికి జీవితాన్ని అంకితం చేసిన పోతుల నాగరాజుకి పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఉపాధ్యాయ, పట్టభద్రుల లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ జిల్లా నాయకులు పెంచలయ్య, బాబు పాల్గొన్నారు.

కోర్టులో ఉన్న స్థలాన్ని ఆక్రమించడం చట్టరీత్యా నేరం

లాయర్ సుధామణి

విశాలాంధ్ర- ఒంటిమిట్ట: టీటీడీ అధికారులు శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల లో భాగంగా పరిసర ప్రాంతాలను టెండర్ల ద్వారా కాంట్రాక్ట్ కు ఇవ్వడం జరిగింది అయితే గతంలో టీటీడీ అధికారులు రెవెన్యూ యంత్రాంగం అక్కడి పరిసర ప్రాంతాల్లోని ఇళ్లను పట్టా స్థలాలను స్వాధీనం చేసుకుని వారికి పరిహారం ఇవ్వడం జరిగింది అయితే అక్కడే పట్టాదారులకు పరిహారం ఇవ్వడంలో మాకు సమ్మతి లేదు అంటూ వారు డబ్బులు తీసుకోకపోవడం అందరికీ తెలిసిన నగ్నసత్యం వారు హైకోర్టుకు వెళ్లి వారి స్థలాల వద్ద చుట్టూ కోర్టులో జరుగుతు న్నటువంటి నెంబర్లను నాటి వారి స్థలాలను కాపాడుకుంటూ వస్తున్నారు అయితే గతంలో ఎన్నడూ ఏ అధికారులు కానీ టీటీడీ అధికారులు కానీ వాటి స్థలాల ను పెండింగ్లో ఉన్నా యంటూ చుట్టూ కంచెను మాత్రమే ఏర్పాటు చేసుకొని అలాగే వదిలివేయ డం జరిగింది. కానీ ప్రస్తుతము కొందరు కాంట్రాక్టర్లు హైకోర్టు పరిధిలో ఉన్నటువంటి స్థలాలపై జెసిబి లతో స్థలంలోకి ప్రవేశించడం నేరం అంటూ లాయర్ సుధామణి నేడు ప్రశ్నించారు వెంటనే కోర్టులో జరుగుతున్నటు వంటి వాటిపై ఇలా చేయడం చట్టరీత్యా నేరమంటూ ఆమె మరలా హైకోర్టు కు వెళ్లి తమ స్థలాలలో దుశ్చర్యలకు పాల్పడుతున్న వారిపై కఠినమైన చర్యలు చేపడతామని ఆమె పత్రికాముఖంగా తెలిపారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు కోర్టు పరిధిలో ఉన్నటువంటి వాటిలో దౌర్జన్యంగా ఇలా చేయడం అని కోర్టు ధిక్కారమని ఆమె తెలిపారు

మహేశ్వరరెడ్డి మృతికి అవినాష్‌రెడ్డి నివాళి

విశాలాంధ్ర- పులివెందుల టౌన్: పులివెందుల మండలం ఆర్ తుమ్మలపల్లె గ్రామంలో గంగ జాతర సందర్భం గా సిరిబండి కింద పడి మృతి చెందిన జెడ్పీటీసీ మహేశ్వరరెడ్డి మృతి పట్ల విచారం వ్యక్తంచేస్తూ భౌతికఖాయం వద్ద కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సోమవారం నివాళులు అర్పించారు. తుమ్మలపల్లె గ్రామంలో ప్రతి ఏటా శివరాత్రి పండుగ తర్వాత వచ్చే ఆదివారం రోజున గ్రామస్థుల ఆరాధ్యదైవమైన గంగమ్మ జాతర నిర్వహించడం ఆనవాయితీ. ఈ క్రమంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చి అనంతరం సాయంత్రవేశ సిరిబండి ఏర్పాటు చేయడం జాతర విశిష్టత. ఆ తర్వాత మరుసటి రోజున బంధుమిత్రాదులకు విందు కార్యక్రమం ఏర్పాటు చేయడం పరిపాటి. ఈ నేపథ్యంలో గ్రామంలో ఆదివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు అనంతరం సిరిబండి ఏర్పాటు చేశారు. సిరిబండి ప్రారంభించిన వెంటనే బండిపై ఉన్న మహేశ్వరరెడ్డి ఒక్కసారిగా రథచక్రాల కింద పడ్డారు. తీవ్రగాయాల పాలైన మహేశ్వరరెడ్డిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. తెల్లవారి విందు కార్యక్రమాలు చేపట్టాల్సిన తుమ్మలపల్లె గ్రామంలో విషాదఛాయలు అలముకు న్నారు. ప్రతి ఒక్కరి కంట కన్నీరు కన్పించింది. మహేశ్వరరెడ్డి ఆకస్మిక మృతితో గ్రామంలో విందు కార్యక్రమాలు నిలిపివేసినట్లు గ్రామస్థులు ఈ సందర్భంగా తెలిపారు. ఈ నేపథ్యంలో వైఎస్ అవినాష్‌రెడ్డి తుమ్మలపల్లె గ్రామానికి వెళ్లి మహేశ్వరరెడ్డి పార్థిక శరీరం వద్ద నివాళులు అర్పించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పులివెందుల మండల జెడ్పీటీసీ మెంబరుగా వైసీపీ అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మహేశ్వరరెడ్డి ఆకస్మిక మృతి పార్టీకి తీరని లోటు అని అవినాష్‌రెడ్డి వెల్లడించారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డిని గెలిపించండి

విశాలాంధ్ర- కడప రూరల్ : ఉద్యమ సంఘాలు బలపరుస్తున్న పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డికి, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి నాగరాజుకు ప్రథమ ప్రాధాన్యత (1)ఓటు వేసి గెలిపించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగసుబ్బారెడ్డి, ఏఐఎస్ఎఫ్, ఏఐవైయఫ్ మాజీ నాయకులు వెంకటశివ, మల్లికార్జున, అంకుశంలు కోరారు. సోమవారం నగరంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల కరపత్ర ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమ నేపథ్య అభ్యర్థులను గెలిపించడం ద్వారా శాసనమండలిలో ప్రజాగొంతుకతో ఉద్యోగ, నిరుద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంకు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు మార్గం సుగమం అవుతుందన్నారు. మార్చి 13న జరగనున్న శాసనమండలి ఎన్నికలకు పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డిని, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజుకు ప్రథమ ప్రధాన్యతా ఓటు వేసి గెలిపించాలని కోరారు.న్యూఢిల్లీ పబ్లిక్ స్కూల్ అధినేత వివేకానంద రెడ్డి ని కలసి అభ్యర్థించారు.

మహా ప్రసాదం వినియోగం

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయం నందు అంగరంగ వైభవంగా ఈనెల 17 నుండి 21వరకు మహాశివరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతిరోజు ఉదయం శ్రీ వీర బ్రహ్మ సుప్రభాతం నామ సంకీర్తనం, ఉపనిషత్ పారాయణం అభిషేకం సహస్రనామార్చన బలిహరణ నవగ్రహ హోమములు 10 గంటలకు, గజోత్సవం మధ్యాహ్నం 12, గంటలకు మహా ప్రసాద వినియోగం, రాత్రికి 9, గంటలకు పుష్ప రథోత్సవం, వైభవంగా, 22 తేదీన మంగళవారం, ఉదయం 5, గంటలకు వీర బ్రహ్మ సుప్రభాతం నామసంకీర్తనం ఉపనిషత్ పారాయణం అభిషేకం సహస్రనామార్చన బలిహరణ 10, గంటలకు కోట్మోత్సవం, వసంతోత్సవం పూర్ణాహుతి, అవభృథస్నానము, కార్యక్రమాలను ప్రత్యేకంగా ఏర్పాట్లను జిల్లా దేవదాయ శాఖ, అసిస్టెంట్ కమిషనర్, మఠం ఆలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ పరిరక్షణలో మఠం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి గోవిందమాంబ కళ్యాణం కూడా అంగరంగ వైభవంగా నిర్వహించారు.

భక్తులకు మహా ప్రసాద వినియోగం, వసంత మహోత్సవంతో ఉత్సవాలు ముగించారు. ఉత్సవాలకు అన్ని శాఖల అధికారులు భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జిల్లా ఎస్పీ అన్బురాజన్ ఆదేశాల మేరకు, మైదుకూరు డిఎస్పి, వంశధర్ గౌడ్, మైదుకూరు రూరల్ సీఐ నరేందర్ రెడ్డి, బ్రహ్మంగారిమఠం ఎస్సై విద్యాసాగర్, బ్రహ్మంగారి మఠం తాహశీల్దార్, కిషోర్ కుమార్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి వెంగమునిరెడ్డి, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, హెల్త్ సిబ్బంది, ఏపీ ఆర్టీసీ, అధికారులు, దేవస్థానం, వేద పండితులు, భక్తులు అందరు సహాయ సహకారాలతో ఉత్సవాలు విజయవంతమయ్యాయని మఠం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తెలిపారు.

ఎస్పీ కార్యాలయం ఎదుట కుటుంబ ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర-కడప క్రైం : హోంగార్డు తిరుపాలయ్య తమను వేధిస్తున్నారని, తమకు న్యాయం చేయాలంటూ ఓ కుటుంబ జిల్లా పోలీసు కార్యాలయం ఎదుట ఒంటిపై కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. వెంటనే అప్రమత్తమైన పోలీసులు వారి ప్రయత్నాన్ని ఆపి జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ వద్దకు తీసుకెళ్లారు. ఈ సంఘటనకు సంబంధించి బాధితుడి బాలయ్య కథనం మేరకు వివరాలు ఇలా వున్నాయి. కొండాపురం మండలం సుగుమంచిపల్లె గ్రామానికి చెందిన చిన్న బాలయ్యకు గండికోట ప్రాజెక్టు ముంపు గ్రామమైన సుగుమంచిపల్లె ఆర్.అండ్.ఆర్ సెంటర్ పరిధిలో స్థలం ఇచ్చారు. ఈ నెల 12న ఈ స్థలం చూసేందుకు బాలయ్య వెళ్లాడు. అదే సమయంలో తాళ్లప్రొద్దుటూరు పోలీసు స్టేషన్ లో హోంగార్డు గా పనిచేస్తున్న తిరుపాలయ్య బాలయ్యను అసభ్యంగా మాట్లాడుతూ దాడి చేసి, బెదిరింపులకు పాల్పడ్డాడు. తనకు ఎందుకు తిడుతున్నావని అడగ్గా, పోలీసు స్టేషన్ కు తీసుకెళ్లి కేసు పెడుతానని బెదిరించారు. హోంగార్డు కొట్టడంతో అవమానాన్ని భరించలేక కడప నగరంలో విష ద్రావణం తాగి బాలయ్య ఆత్మహత్యాయత్నం చేసుకోవడంతో చికిత్స నిమిత్తం రిమ్స్ తరలించారు. బాలయ్య వాంగ్మూల మేరకు ఇదే సంఘటన పై ఈ నెల 17 తాళ్లప్రొద్దుటూరులో హోంగార్డు తిరుపాలయ్య పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఈ కేసులో తమకు న్యాయం జరగలేదని, తమకు వెంటనే న్యాయం చేయాలని కోరుతూ సోమవారం బాలయ్య, తన తల్లి మేరి, భార్య, తన ఇరువురు పిల్లలతో కలసి జిల్లా ఎస్పీకి గ్రీవెన్ సెల్‌లో ఫిర్యాదు చేసేందుకు వచ్చారు. ఎస్పీ కార్యాలయం ఎదుట బాలయ్య, తన తల్లి మేరి, భార్య ఒంటిపై కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడగా, వెంటనే స్పందించిన పోలీసులు వారి ప్రయత్నాన్ని ఆపి వంటి పై నీళ్లు పోశారు. హోంగార్డు తిరుపాలయ్య వేధింపులు భరించలేకే తాము ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు బాలయ్య తెలిపారు. బాలయ్య కుటంబాన్ని ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ వద్దకు తీసుకెళ్లారు. ఎస్పీతో చర్చించిన అనంతరం పోలీసు వాహనంలో బాధితులను వారి స్వగ్రామానికి తీసుకెళ్లారు. బాధితుడు బాలయ్య మాట్లాడుతూ హోంగార్డు తిరుపాలయ్య, మరో ఇరువురు కానిస్టేబుల్స్ తనను కులం పేరుతో దూషించి దాడి చేశారన్నారు. తనపై దాడి జరిగిందని కేసు పెడితే మరింతగా కొట్టారని, దాడి విషయమై జమ్మలమడుగు డి.ఎస్పీ నాగారుజకు ఫిర్యాదు చేస్తే నామమాత్రపు కేసుతో సరిపెట్టే ప్రయత్నం చేస్తూ తనకు అన్యాయం చేయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తనపై జరిగిన దాడి కేసును నీరు గార్చాలని కొండాపురం మండలానికి చెందిన రాజశేఖర్ రెడ్డి, అశోక్ రెడ్డి, వెంకట నారాయణరెడ్డిలు ప్రయత్నిస్తున్నారని, తమకు న్యాయం జరిగే అవకాశాలు కనిపించక పోవడంతో తాము ఆత్మహత్యాయత్నానికి పూనుకున్నామని బాధితులు కన్నీరు మున్నీరుగా విలిపించారు. జమ్మలమడుగు డి.ఎస్పీ నాగరాజు మాట్లాడుతూ ఈ సంఘటనపై బాధితుల ఫిర్యాదు మేరకు ఈ నెల 17న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామన్నారు. ఇప్పటికే వారి స్టేట్ మెంట్‌తో పాటు, ఆడియో కూడ రికార్డు చేశామని, సమగ్ర విచారణ జరుగుతోందని, త్వరలో కేసు పూర్తి చేసి న్యాయం చేస్తామన్నారు.

ఆర్తులకు అభయ ప్రదాత అనంతపురం శ్రీ గంగమ్మ తల్లి

- నేడు నిండు తిరునాల , రేపు మైల తిరునాల
-రాయలసీమలో పేరుగాంచిన గంగమ్మ జాతర

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లె :రాయలసీమలో అత్యంత ప్రసిద్ధిగాంచిన భక్తుల పాలిట కల్పతరువు శ్రీ అనంతపురం గంగమ్మ తల్లి జాతర రెండు రోజులపాటు జాతర నిర్వహించనున్నట్లు ఆలయ ప్రత్యేక అధికారి రవీంద్ర రాజు, చెర్మెన్ నరసింహ రెడ్డి పేర్కొన్నారు.

గంగమ్మ జాతర చరిత్ర: రాయలసీమ జిల్లాలలో పేరుగాంచిన అండి అనంతపురం నుండి బయల్దేరిన గంగిరెద్దుల వాళ్ల గోనె సంచుల నుండి గంగమ్మ దేవత పలు ప్రాంతాలు తిరిగి ప్రస్తుతం అన్నమయ్య జిల్లాలోని లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురం వద్ద నెలకొన్న దేవాలయం ప్రాంగణం వద్ద కొలువుతీరినది. ఒకానొక రోజు అనంతపురం గ్రామం పేరం వాండ్ల పల్లి లోని తిమ్మారెడ్డి వాళ్ళు తన పొలమును చదును చేయడానికి కావలసిన కంప తొడుగులు ఎద్దులకు కట్టి లాగే ప్రయత్నం చేశారు.కానీ గంగమ్మ దేవత కదలలేదు రైతు సుమారు 7 గాండ్ల ఎద్దులతో ఉదయం నుంచి రాత్రి పొద్దుపోయే వరకు మోకులు తెగే వరకు ప్రయత్నించి విఫలం అయి ఇళ్లకు చేరుకున్నారు. ఆ రాత్రి ఆ రైతు తిమ్మారెడ్డి కి స్వప్నములో శ్రీ గంగమ్మ తల్లి ప్రత్యక్షమై నేను పడమటి దేశము పడమటి ప్రాంతమైన అండి: అనంతపురం నుండి వచ్చి ఉన్నాను అని స్వప్నము నందు రైతుకు చెప్పినది నాకు పూజలు చేసి కంప తొడుగు ఉన్న ప్రదేశంలో దేవాలయం నిర్మించమని కోరినది. రైతు ఉదయం లేవగానే కుటుంబీకులతో కలిసి అక్కడికి వెళ్ళి పూజలు చేసి కొబ్బరికాయ కొట్టి చిన్నగా తొడుగు తొలగించడం సులువుగా జరిగినది అప్పుడు అమ్మవారు అక్కడ రాయి రూపంలో దర్శనం అయినది రైతు తదుపరి అమ్మవారి దేవాలయం నిర్మించినారు ఆనాటి నుండి ఈ గ్రామము అనంతపురం గ్రామం పిలువబడుతున్నారు. శ్రీ గంగమ్మ దేవత అక్కడ నుండి చాగలగుట్ట పల్లి గ్రామం వాళ్ళు వాళ్ళ ఇంటి యందు నెలకొని నాకు గొల్లపల్లి యాదవులతో పూజలు చేయించమని కోరి ఉన్నది అమ్మ మాకు సంతానం లేదు మాకు సంతాన భాగ్యం కలిగించి మేము పూజలు చేసుకుంటాం అని పూజించగా వారికి అమ్మవారు సంతానభాగ్యము కలిగించినది ఆనాటి నుండి ఈనాటి వరకు ఆ కుటుంబీకులతో పూజలు జరుగుతున్నాయి నాటి నుండి నేటి వరకు గొల్లపల్లి గ్రామం నుండి అమ్మవారు ఏడాది బయలుదేరి రోజు పాల్గుణ శుద్ధ పాడ్యమినాడు జాతర ప్రాంగణంలోకి చేరుకొని శ్రీ అనంతపురం గంగమ్మ జాతర వైభవంగా జరుగుచున్నది భక్తులు అమ్మవారిని ప్రీతిపాత్రమైన కండ్లును రంగులతో అలంకరిస్తారు. నీలం బండ్లు ,చాందినీ బండ్లు కట్టుకొని అమ్మవారి దర్శనం చేసుకుని కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారం గంగమ్మ తల్లి అని భక్తులు చెప్పుకొంటున్నారు.

జాతరకు భక్తులు వచ్చేందుకు 3 మార్గాలు ఉన్నవి: అనంతపురం గంగమ్మ జాతర జరిగే ప్రాంతానికి భక్తులు చేరుకోవడానికి రోడ్డు మార్గం ద్వారా మూడు దారుల నుండి భక్తులు రావచ్చు కడప నుంచి రాయచోటి మార్గము లోని చిట్లూరు కు పడమర వైపు మార్గము నుంచి జాతరకు చేరుకోవచ్చు. రాయచోటి వేంపల్లీ మార్గంలోని మర్రి చెట్టు వద్ద నుండి తూర్పు వైపున ఉండే రోడ్డు నుండి జాతరకు చేరుకోవచ్చు. లక్కిరెడ్డిపల్లి లోని ప్రభుత్వ కార్యాలయం ఎదురుగా ఉన్న రోడ్డు నుంచి కూడా గద్దగుండ్లరాచపల్లి, ఈడీగ పల్లి మార్గం ద్వారా కూడా జాతరకు చేరుకోవచ్చు. తిరుణాల కార్యక్రమాలు 20వ తేదీ ఆదివారం అమ్మవారికి అత్యంత వైభవంగా జాగారం కే ఎస్ అర్ పల్లి పంచాయతీ చాగలగుట్టపల్లి (పల్లు కృష్ణారెడ్డి) అమ్మవారి ఇంటిలో ఈరోజు వైభవంగా జాగారం నిర్వహిస్తారు. 21 తెల్లవారు జామున 3 గంటలకు అమ్మవారు బయలు దేరి మద్ది రేవుల గ్రామం చోటపల్లి గ్రామాల మీదుగా జాతర ప్రాంగణం లోనికి ప్రేవేసిస్తుంది. అమ్మవారికి ఎదురు బోనాలు ఆయాగ్రామాలవారు పడతారు.ఆలయ ప్రాంగణంలోని కి రాగానే ఈడిగ (గౌళ్లు) కళ్ళు సాంగేము చేస్తారు. అనంతరం సిద్దులపూజ, మహిళలు సంతానం కోసం వరపడటారు. సిడిమాను ఏర్పాటు చేస్తారు.

21వ తేదీన మంగ్లవారం నిండు తిరణాల అమ్మవారికి పూజ, సర్వదర్శనం బోనాలు చాందిని బండ్లు ఊరేగింపు జరుగును.22వ తేదీన బుధ వారం మైల తిరునాల తో జాతర మహోత్సవం వైభవంగా ముగుయును.

భక్తులకు మెరుగైన సేవలు అందిస్తాం:ఈ ఓ రవీంద్ర రాజు: జాతరకు వచ్చే యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పిస్తామని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈ ఓ రవీంద్ర రాజు తెలిపారు. త్రాగు నీటి కొరతను నివారిస్తాయని, మరుగుదొడ్లు ఏర్పాటు చేశామని, ఆలయానికి దాతల సహకారంతో అభివృద్ధి చేస్తున్నామని, జాతర విజయవంతానికి అందరూ కృషి చేయాలన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా : సామల నరసింహారెడ్డి : దాతల సహకారం ఉంటే ఆలయ అభివృద్ధికి కృషి చేస్తారని ఆలయ కమిటీ చైర్మన్ సామల నరసింహారెడ్డి అన్నారు. గత రెండేళ్లుగా వివిధ సంస్థల ద్వారా జాతర ప్రాంగణంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని ఆయన అన్నారు. జాతరకు వచ్చే మార్గం లో రాయచోటి వేంపల్లి రహదారిలోని మర్రిచెట్టు వద్ద, లక్కిరెడ్డిపల్లె మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల ద్వారము చోట ముఖద్వారాలు ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. జాతరకు ఆర్టీసీవారు ప్రత్యేక బస్సులు రాయచోటి డిపో కడప డిపో,పులివెందుల డిపో నుంచి నడుపుతున్నారు. 500 మంది తో పటిష్ట పోలీసు బందోబస్తు సి ఐ వరప్రసాద్ గంగమ్మ జాతరలో 500 మంది తో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా



రెండోరోజు దుకాణాల తనిఖీ

విశాలాంధ్ర-కడప: పులివెందుల పట్టణంలో రెండోరోజు వివిధ దుకాణాలపై మున్సిపల్ అధికారులు తనిఖీ చేపట్టారు. ఆదివారం పలు దుకాణాలు (మాంసం, హెూటళ్లు)లపై దాడులు చేసి ప్లాస్టిక్ వాడుతున్న ఓ హెూటల్ యజమానికి హెచ్చరికలు జారీ చేశారు. సోమవారం కూడా మున్సిపల్ కమిషనరు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఈ దాడులు కొనసాగించారు. నరసింహారెడ్డి మాట్లాడుతూ పురపాలక సంఘం నుందుసింగిల్ యుస్ ప్లాస్టిక్ నిషేధం విధించటం జరిగిందన్నారు. ఇకపై దుకాన దారులు ఎవరూ ప్లాస్టిక్ కవర్లు గానీ ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వాడకం అమ్మకం జరపరాదన్నరు.అట్లు జరిపిన వారిపై కటిన చర్యలు తీసుకోవడం కాకుండా సదరు వ్యాపార ట్రేడ్ లైసెన్స్ ను రద్దు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తీవ్రంగా హెచ్చరించారు..అలాగే మాంసపు అంగల్ల యజమానులు ఇష్టా రాజ్యంగా మాంసపు రేట్లు అమ్మడం సరికాదన్నారు.స్వచ్ఛ పులివెందులకు ప్రతి ఒక్కరూ సహకరించ వలసినదిగా కోరారు.

మహేశ్వరరెడ్డికి ఘన నివాళి

విశాలాంధ్ర- వేంపల్లి: పులివెందుల మండలం తుమ్మలపల్లె గ్రామంలో గంగమ్మజాతర సందర్భంగా ప్రమాదవశూత్తూ సిరిబండి చక్రాల కింద మృతి చెందిన జెడ్పీటీసీ మహేశ్వరరెడ్డికి వేంపల్లె జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, వైసీపీ మండల కన్వీనరు కల్లూరు చంద్ర ఓబులరెడ్డిలు నివాళులు అర్పించారు. సోమవారం వారు తుమ్మలపల్లె మహేశ్వరరెడ్డి భౌతికకాయాన్ని సందర్శించారు. వైసీపీలో మహేశ్వరరెడ్డి కీలకంగా వ్యవహరించేవారు. ఎంతో మంచి మర్యాత కలిగిన మహేశ్వరరెడ్డి పార్టీకి తీరని లోటు అని వారు పేర్కొన్నారు.

మహేశ్వరరెడ్డి మృతి విచాకరం: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: పులివెందుల మండల జెడ్పీటీసీ మెంబరు మహేశ్వరరెడ్డి ఆకస్మిక మృతి విచారకరమని కాంగ్రెస్‌పార్టీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ జాతర సందర్భంగా తుమ్మలపల్లె స్వగ్రామం తుమ్మలపల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన సిరిబండి చక్రాల కింద మృతి చెందడం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. మహేశ్వరెడ్డి కుటుంబ సభ్యులకు ఆయన సానుభూతిని ప్రకటించారు.

మరిన్ని అవార్డులు రావడానికి కృషి

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: .అందరూ పరస్పర సహకారంతో కలసికట్టుగా పనిచేసి పులివెందుల పురపాలక సంఘంనకు మరిన్ని అవార్డులు రావడానికి కృషి చేయాలని మున్సిపల్ కమిషనరు నరసింహారెడ్డి కోరారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఆయన ప్లాస్టిక్ నిషేధం, ఇంటి నిర్మాణం, వ్యర్థాల తరలింపు, పట్టణము నందు నీటి సరఫరా ,నీటి పైప్ లైన్ లీకేజీ తదితర అంశాలపై సచివాలయం ప్లానింగ్, అమెనిటీ, శానిటేషన్‌సెక్రటరీలతో, సమావేశం నిర్వహించారు. కమిషనరు మాట్లాడుతూ ఇంటి నిర్మాణ వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ వదల కుండా ప్లానింగ్ సెక్రటరీలు చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిఈ సుభాష్ చంద్రబోస్, టౌన్ ప్లానింగ్ అధికారి అజయ్ కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ మురళీధర్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

దస్తగిరిపై మాజీ విఆర్ఓ కుమారులు దాడి

విశాలాంధ్ర-కాశినాయన : కడప జిల్లా జిల్లా కాసినా యన మండలం చెన్నవరం గట్టుపైన వున్న విశ్రాంతి వి.ఆర్.ఓ నాగిరెడ్డి. సోమిరెడ్డి. రాఘవ రెడ్డి లు కలిసి అదే గట్టు పైన వున్న దస్తగిరి పై దాడి వివరాలు సర్వే నెంబర్ 1878 లో నాగిరెడ్డి బినామీ పట్టాలు అయన పనిచేసే టైమ్ లో తెచ్చుకున్నాడని బద్వేల్ ఆర్‌డిఓకు అగ్రమాస్తులు పిర్యాదు చేశారు. దానిపై విచారణ జరుగుతుండగా సోమవారం పెండింగ్ లో వున్నా పొలములో నాగిరెడ్డి ఆయన కొడుకులు చెట్లు నాటు చున్నారు. ఎందుకు అలా చేస్తున్నారు అని అడిగినందుకు దాడి చేసి కొట్టినారని బాధితులు వాపోయారు. ఈ విషయం నరసాపురం పోలీస్ స్టేషన్ లో దస్తగిరి మరి కొందరు పిర్యాదు చేశాము అన్నారు. ఎంఆర్ఓకు సమాచారం ఇచ్చాము అయినా పట్టించు కోలేదు గ్రామము లో విఆర్ఓ వున్నా పట్టించు కోవడం లేదు అని వారు అంటున్నారు. దీనిపై నరసాపురం ఎస్ఐ హరి ప్రసాద్ కేసు నమోదు చేసి విచారిస్తున్నామని తెలిపారు.

అసైన్మెంట్ కమిటీ సమావేశాలు వెంటనే నిర్వహించాలి
సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిదో విడత భూ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని గత 9ఏళ్లుగా రాష్ట్రంలో భూ పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపడం లేదని గత చంద్ర బాబు ప్రభుత్వంలో కూడా అసైన్మెంట్ కమిటీ సమావేశాలు నిర్వహించడంలో విఫలమయ్యారని సీఎం వైఎస్ జగన్ తక్షణం అసైన్మెంట్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులను అసైన్మెంట్ కమిటీలో సభ్యులుగా చేర్చి పారదర్శకంగా అసైన్మెంట్ కమిటీ సమావేశాలు నిర్వహించి పేదలకు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర అన్నారు. సోమవారం కడప వైయస్సార్ ప్రెస్‌క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 8వ విడత భూ పంపిణీ కార్యక్రమం చేపట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అందువల్ల ఎస్సీ ఎస్టీ, బీసీ మైనారిటీ వర్గాలకు ప్రభుత్వ భూమి కరువైందని జిల్లాలో ప్రభుత్వ భూమిని అధికార పార్టీ నాయకులు ఇదేచ్ఛగా కొల్లగొడుతున్నారని అందుకు జిల్లాలో అధికార యంత్రాంగం సంపూర్ణంగా మద్దతును ప్రకటించడం సహకారాలు అందిస్తున్నారు. గత ఏడు విడుతలో జరిగిన భూ పంపిణీ కార్యక్రమంలో కూడా అసైన్మెంట్ కమిటీ సమావేశాలు నిర్వహించి పేదలకు భూ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారని 9ఏళ్లు పూర్తవుతున్న ఇంతవరకు అసైన్మెంట్ కమిటీ సమావేశాన్ని నిర్వహించడంలో పాలక ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోకపోగా అధికార పార్టీ నాయకులకు అక్రమ పద్ధతుల్లో ప్రభుత్వ భూమిని కట్టబెట్టడానికి ప్రభుత్వ యంత్రాంగం సిద్ధమవుతుండడం సిగ్గుచేటన్నారు. ప్రతి నియోజకవర్గంలో నియోజకవర్గ శాసన సభ్యుడు చైర్మన్ గాను ఆర్డీవో వైస్ చైర్మన్ గాను తాసిల్దారులు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు అసైన్మెంట్ కమిటీలో సభ్యులుగా ఉండి పక్షపాత ధోరణి లేకుండా అందరికీ సమపాలంగా న్యాయం జరిగే విధంగా అన్ని రాజకీయ పార్టీలను కమిటీలో ఇన్వాల్వ్ చేయడం ద్వారా ఎక్కడా అవినీతికి తావు లేకుండా అక్రమాలను నియంత్రించడానికి అవకా శం ఉంటుందన్నారు. అలా కాకుండా జిల్లాలోని కమలా పురం, పులివెందుల, జమ్మలమడుగు, బద్వేలు, మైదుకూరు నియోజకవర్గాల్లో అధికారపార్టీ శాసన సభ్యులు నేరుగా లెటర్ ఇచ్చి అసైన్మెంట్ రిజిస్టర్‌లో పేర్లు ఎక్కించి సభ్యులు చేయాలని వందల ఎకరాలు అధికార పార్టీ నాయకుల అనునన్నుల్లో ఉన్నాయని వీటిని కాపాడాల్సిన బాధ్యత జిల్లా కలెక్టరుకు ఉందని అసైన్మెంట్ కమిటీ ని ప్రకటిం చాలన్నారు. మండల తాసిల్దార్‌ల శాసనసభ్యుల లెటర్లను తీసుకొని పేదలకు దక్కాల్సిన భూములను అధికార పార్టీ నాయకులకు ముట్టజెప్పడంలో అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని అందుకు అడ్డుకట్ట వేయాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.తక్షణం అసైన్మెంట్ కమిటీలు నిర్వహించి పారదర్శకంగా భూ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీ పేద బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వ భూములకు పట్టాలు ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్, సుబ్రమణ్యం, బాదుల్లా, సిపిఐ జిల్లా సమితి సభ్యులు మునయ్య, నాయకులు అశోక్ పాల్గొన్నారు.

చంద్రబాబు సభ ఏర్పాట్లపై డీఎస్పీ పరిశీలన

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఈ నెల 25 న కడప నగర పరిధిలోని ఎయిర్పోర్ట్ వద్ద తెలుగుదేశం పార్టీ నిర్వహించనున్న రాయలసీమ జోన్ సభ, బందోబస్తు ఏర్పాట్లను కడప డియస్పి వెంకటశివారెడ్డి, సిఐ అశోక్ రెడ్డి, చెన్నూరు ఎస్సై శ్రీనివాసులు రెడ్డి పరిశీలించారు. సభ ఏర్పాట్లు, పార్కింగ్, భోజన సౌకర్యం కల్పించే స్థలాలను పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు సమావేశ ఏర్పాట్లు చేపట్టాలని టిడిపి నేతలకు సూచించారు. సభ జరిగే ప్రాంతం, పార్కింగ్, భోజన స్థలాల వద్ద మార్పులు, చేర్పులను సూచించారు. సమావేశ వివరాలను టిడిపి నేతలను అడిగి తెలుసుకున్నారు. ఏర్పాట్ల గురించి టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరి, మన్మోహన్‌లు వివరించారు. టిడిపి పార్లమెంట్ మీడియా కొ ఆర్డినేటర్ జనార్దన్, టిడిపి నేతలు అమీర్, కాశింలు పాల్గొన్నారు.

మధ్యాహ్నం భోజనం పరిశీలన

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండల పరిధిలోని మల్లెపల్లెలోని స్థానిక ప్రభుత్వం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని సర్పంచ్ భర్త నారాయ ణ యాదవ్ సచివాలయం అధికారులు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న గోరుముద్దుల భాగంగా ప్రతి రోజు విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెనూ విధంగా పాటించాలన్నారు. పాఠశాల సిబ్బందితో కలిసి జరుగుతున్న అభివృద్ధి పనులు కూడా వేగవంతంగా చేయాలని పనులు కూడా నాణ్యతను లోపించ కుండా చూడాలన్నారు. త్వరలో జరగబోయే ఎస్ఎస్ సి పరీక్షలు విద్యార్థులకు ఇబ్బంది లేకుండా అభివృద్ధి పనులకు పక్కకు తరలించాలని వీలైనంతవరకు పనులు వేగవంతం చేయాలన్నారు. అదేవిధంగా ఈ పాఠశాలలో ఆరుబయట వంట చేయడం, రూమ్ లేకపోవడంతో ఎండకు గాలికి వంట మనుషులు అవస్థలు పడుతున్నారని జిల్లా అధికారులు, మండల ప్రజా ప్రతినిధులు ఈ సమస్యల పరిష్కరించే విధంగా చూడాలని ఈ పాఠశాలలో 345 మంది విద్యార్థులు ఉన్నారని పాఠశాల అభివృద్ధికి అందరం శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, వెంకటరమణ, సచివాలయం సిబ్బంది, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

22న వన్‌మెన్ కమీషన్ జిల్లా పర్యటన

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప జిల్లాలో ఈ నెల 22వ తేదీన వన్‌మేన్ కమీషన్ సభ్యులు జిల్లాలో పర్యటిస్తున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమశాఖాధికారి డా.వెంకటసుబ్బయ్య తెలిపారు. వన్‌మేన్ కమీషన్ చైర్మన్, రిటైర్డు సీనియర్ ఐఏఎస్ శామ్యూల్ ఆనంద్‌కుమార్ పర్యటనలో భాగంగా వస్తున్నారని ఆ రోజు కలెక్టరేట్‌లోని వీడియోకాన్ఫరెన్స్ హాలులో సమావేశం జరుగుతుందన్నారు.

రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: వైకాపా ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ను అప్పులప్రదేశ్‌గా మార్చిందని, రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు నాయుడు సారధ్యం లోనే సాధ్యం అని టీడీపీ నియోజికవర్గ ఇంచార్జ్ డా.జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం 27వ రోజు ఇదేం ఖర్మ కార్యక్రమం ప్రొద్దుటూరు రూరల్ మండలంలోని వి.వినగర్‌లో టీడీపీ నియోజికవర్గ ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరిగిన నిత్యావసరాల ధరలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అపద్ధపు వాగ్దానాలు చెప్పి వైకాపా అధికారంలోకి వచ్చిందని అన్నారు. ప్రొద్దుటూరులో అవినీతి పెరిగిపోయిందని, మట్కా, క్రికెట్ బెట్టింగ్, జూదం లాంటివి ఎక్కువ అయ్యాయని అన్నారు. రోజుకొక ప్రజా విధానాలతో ప్రజలపై ఆర్థిక భారాలను మోపుతున్నారని పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక పూర్తిగా విస్మరించారని అన్నారు. రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు రాకపోగ, జే-ట్యాక్స్ భయంతో కంపెనీలు పక్క రాష్ట్రాలకు పారిపోతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరి, ఆవుల అరుణ్‌తేజ, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసులు యాదవ్, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు తమ్మిశెట్టి సురేంద్ర, టీఎన్‌టీయూసీ పట్టణ కార్యదర్శి తమ్మిశెట్టి శ్రీనివాసులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ముందుంటా
ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంవి రామచంద్రారెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రైవేటు మరియు ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడానికి ముందుంటానని పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్ధి ఎంవి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ప్రొద్దుటూరు పట్టణంలోని ఉపాధ్యాయులతో కలిసి సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలో ఉన్నటువంటి సమస్యలను గత 20సంవత్సరాల నుండి హెూదాలో ప్రభుత్వం దృష్టికి తీసుకువెల్లి పరిష్కరించానని పేర్కొన్నారు. ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుని కుమారునిగా ప్రభుత్వ ఉపాధ్యాయ సమస్యలు కూడ పూర్తి అవగాహణ కలిగి ఉన్నానని, వాటిని కూడ పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు. తన మీద నమ్మకంతో తనను నమ్మి ప్రైవేటు ఉపాధ్యాయులు అందరూ ఏకగ్రీవంగా మద్దతు తెలపారని, 36ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు కూడ మద్దతు ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులందరిని సమానంగా చూసి వారి సమస్యలను ప్రభుత్వం వద్దకు తీసుకువెల్లి పరిష్కారమార్గాన్ని చూపుతానని అన్నారు. ఈనెల 22వ తేదిన అనంతపురం కలెక్టరేట్‌లో నామినేషన్ వేస్తున్నానని ఈ కార్యక్రమాన్ని ప్రైవేటు, ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులందరు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామాంజనేయులు, సుబ్బరాజు యాదవ్, ప్రొద్దుటూరు అపుస్మా నాయకులు భాస్కర్‌రెడ్డి, దేవిప్రసాద్‌రెడ్డి, షఫీ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పంచాయతీ అభివృద్ధి నా లక్ష్యం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : కడప జిల్లా పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ పరిధిలోని శివాలయం దగ్గర నుండి కొలిమి దర్గా వరకు గత రెండు నెలలుగా డ్రైనేజీ మరమ్మత్తుల నేపథ్యంలో పైపులు పగిలిపోవడంతో ప్రజలకు నీటి సౌకర్యం నిలిచిపోయింది. విషయం తెలుసుకున్న పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ ప్రజల ఇబ్బందులను గుర్తించి నూతన పైప్ లైన్ కు శ్రీకారం చుట్టారు.. ఆయన ఉదయం నుండి సాయంత్రం వరకు అక్కడే ఉండి మరమ్మత్తు పనులను పర్యవేక్షిస్తూ సమస్యను పరిష్కరించారు. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరుమామిళ్ల మేజర్ పంచాయతీలో ప్రజా సమస్యలు ఎటువంటి ఉన్న మా దృష్టికి తీసుకువచ్చిన వెంటనే పరిష్కారానికి శ్రీకారం చుడతామని వారు హామీ ఇచ్చారు..

మహేశ్వరరెడ్డి మృతికి ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి నివాళి

విశాలాంధ్ర-కడప: పులివెందుల మండలం రాయలాపురం తుమ్మలపల్లె గ్రామంలో గంగజాతర సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సిరిబండి చక్రాల కింద పడి మృతి చెందిన జెడ్పీటీసీ మహేశ్వరెడ్డికి కృష్ణా గుంటూరు జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి సోమవారం నివాళులు అర్పించారు. ఆమె మాట్లాడుతూ మహేశ్వరరెడ్డి ఆకస్మిక మృతి తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. మహేశ్వరరెడ్డి ఆత్మకు శాంతికలగాలని కోరుకుంటూ కుటుంబ సభ్యులకు ఆమె ప్రగాడ సంతాపాన్ని ప్రకటించారు.

యువజన కాంగ్రెస్‌కు కొత్త ఉత్తేజం: తులసిరెడ్డి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జిల్లా యువజన కాంగ్రెస్ విభాగం రాబోయే రోజుల్లో నూతన ఉత్తేజంతో ముందుకు నడిపిస్తానని, తల్లిదండ్రుల స్ఫూర్తితో పాటు కాంగ్రెస్ పెద్దల సహకారంతో ముందుకు వెళతానని కడప జిల్లా యువజన కాంగ్రెస్ నూతన అధ్యక్షునిగా ఎంపికైన బండి సుమంత్ పేర్కొన్నారు. తల్లిదండ్రుల స్ఫూర్తితో రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుల సహకారంతో ముందుకు వెళతానని వెల్లడించారు. సోమవారం డీసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ తులసీరెడ్డి చేతుల మీదుగా ప్రమాణస్వీకారం చేశారు. ముందుగా ఆర్టీసీ బస్టాండు అంబేద్కర్ విగ్రహం నుంచి పెద్దఎత్తున ఊరేగింపుతో ర్యాలీ నిర్వహించి అనంతరం పార్టీ కార్యాలయంలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా మీడియా చైర్మన్ తులసీరెడ్డి మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ విభాగాన్ని అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ప్రవేశపెట్టిందని మన జిల్లా నుంచి స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా పనిచేసి సీఎం స్థాయికి ఎదిగారన్నారు. దేశం అభివృద్ధి చెందిందంటే ఇందిరాగాంధీ ప్రవేశపెట్టిన 20 సూత్రాల పథకం, స్వర్గీయ రాజీవ్‌గాంధీ ప్రవేశపెట్టిన యువజనుల ఓటు హక్కు వంటి ఎన్నో గొప్ప కార్యక్రమాలు ఉన్నాయని దేశానికి కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు ఎనలేనివని అలాంటి పదవిని అలంకరించిన బండి సుమంత్ విజయవంతంగా ముందుకు పోవాలని శుభాకాంక్షలు తెలిపారు. నేటి పాలకులు దేశాన్ని రాష్ట్రాన్ని అస్తవ్యస్థం చేశారని విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాలలో ఎలాంటి ఎదుగుదల లేకుండా యువతకు తీవ్ర అన్యాయం చేశారని చెప్పిన స్థాయిలో ఉద్యోగాలను భర్తీ చేయకుండా తూతూ మంత్రంగా ఉద్యోగాలు ఇచ్చి యువతను పెడదారి పట్టే విధంగా తయారు చేస్తున్నారని దుయ్యపట్టారు. ఇప్పటికైనా ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన విధంగా నిరుద్యోగ యువతకు పూర్తిస్థాయిలో ఉద్యోగావకాశా లతో పాటు ఉపాధి మార్గాలను చూపిం చాలన్నారు. నూతన అధ్యక్షునిగా ఎంపికైన బండి సుమంత్ మాట్లాడుతూ స్వయంకృషితో పారిశ్రామిక వేత్తగా ఎదిగిన తండ్రి బండి జకరయ్య, రాజకీయ రంగ ప్రవేశం చేసిన తల్లి మార్తమ్మ, కడప మండల ఉపాధ్యక్షురా లుగా పనిచేశారని వారి స్ఫూర్తితోనే రాజకీయ రంగ ప్రవేశం చేసి పోటీ చేసిన మొదటిసారే యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షునిగా ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. పట్టుదల, స్వయంకృషి, కష్టపడేతత్వం తల్లిదండ్రుల నుంచి పుణికి పుచ్చుకున్నానని అదే స్ఫూర్తితో నేడు విద్యార్థులకు, యువజనులకు, నిరుద్యోగులకు కాంగ్రెస్ పార్టీ తరపున తనవంతు సహాయ సహకారాలు అందించి ముందు ముందు పార్టీకి ఎనలేని కృషి చేస్తానని వెల్లడించారు. జిల్లా అధ్యక్షులు నీలి శ్రీనివాసరావు మాట్లాడుతూ యువజనులకు కాంగ్రెస్ పార్టీ ఎంతో స్ఫూర్తినిచ్చిందని భవిష్యత్‌లో కూడా మరింత జిల్లా యువజన కాంగ్రెస్‌ను ముందుకు తీసుకుపోవాలని బండి సుమంత్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఆడంబరంగా జరిగిన ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె పవన్ తేజా, శ్రీనివాసరావు, పీసీసీ డెలిగేట్స్ సత్తార్, ధ్రువకుమార్‌రెడ్డి, మార్తమ్మ, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుమలేష్, చెప్పలి పుల్లయ్య, ప్రసాద్‌గౌడ్, రామకృష్ణ, అమర్, మనోహర్‌బాబు, గౌరీ, శ్రీనివాసులు, యేసయ్య, కనతల ప్రసాద్, లావణ్య, సుమతి, మల్లికాబేగం, వెంకటలక్షుమ్మ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గాల అధ్యక్షులు మహబూబ్‌బాష, సాయి, వంశీ, సునీల్, అశోక్‌నగర్ యూత్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డిని గెలిపించండి

విశాలాంధ్ర-కడప రూరల్ : రాయలసీమ పశ్చిమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి గెలిపించాలని సోమవారం కడప పట్టణంలో వివిధ పాఠశాలలో ఏఐటీయుసి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కేసి.బాదుల్లా, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వలరాజు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి కే.మున య్య, ఇన్సాఫ్ నగర కార్యదర్శి ఎస్ మైనద్దీన్లు ప్రచారాన్ని నిర్వహిం చారు. ఉద్యమనే పథ్య అభ్యర్థి గెలిపించండి, శాసనమండలిలో ప్రజాగొంతుక వినిపించండి, ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల ఈ ఏడాది మార్చి మాసంలో జరగనున్న శాసనమండలి ఎన్నికలకు పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డిని, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజుని గెలిపించి శాసనమండలిలో ప్రజా గొంతుకను వినిపించాలని కోరారు.

చంద్రబాబు పర్యటనను విజయవంతం చేద్దాం
టీడీపీ ఇన్‌ఛార్జి 'భూపేష్'

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఈ నెల 25వ తేదీన జిల్లా పర్యటనకు వస్తున్న పార్టీ అధినేత చంద్ర బాబు నాయుడు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జమ్మల మడుగు అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి కోరారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మండల పార్టీ శ్రేణులతో సమావేశమయ్యారు. భూపేష్ పలు అంశాలపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. 25న కడపలో జరుగనున్న పార్టీ సమీక్ష సమావేశాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. జరగబోవు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థు ల విజయానికి అనుసరించాల్సిన వ్యూహంపై ఆయన శ్రేణులకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ద్వారా 2024 ఎన్నికల్లో టీడీపీ విజయానికి బాటలు వేయాలని ఆయన శ్రేణుల ను కోరారు.

ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారిగా లీలాకృష్ణ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జిల్లా కోశాధికారిగా ఎర్రగుంట్ల పట్టణానికి చెందిన లీలా కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రొద్దుటూరులో ముగిసిన ఏఐఎస్ఎఫ్ 19వ జిల్లా మహాసభల్లో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా తనను కోశాధికారి గా ఎన్నుకోవడం పట్ల లీలాకృష్ణ కృతజ్ఞతలు వ్యక్తం చేస్తూ విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటాలకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు.

మహిళకు ప్రాణం పోసిన బిల్ కలెక్టర్ సూహెల్

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : బ్రహ్మంగారిమఠం మండలం జోకు పల్లె గ్రామానికి చెందిన ఎర్రంపల్లె మరియమ్మ ఓ ప్రైవేట్ హాస్పిటల్ నందు హిస్టోపిక్ ప్రెగ్నెన్సీ (ప్రెగ్నెన్సీ ఫెయిల్) కావడంతో అత్యవసరంగా హాస్పిటల్లో చేరగా హాస్పిటల్ వైద్య సిబ్బంది బి పాజిటివ్ రక్తం ఏర్పాటు చేసుకోవాల్సిందిగా తెలుపగా పేషెంట్ తాలూకా బంధుమిత్రులు రక్తం కోసం ప్రయత్నం చేయగా చివరి క్షణాల్లో రైట్ హ్యాండ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు నాయబ్ రసూల్‌ని సంప్రదించగా స్పందించిన రసూల్ పోరుమామిళ్లకు చెందిన షేక్ సుహేల్‌చే బి పాజిటివ్ రక్తం అత్యవసరంగా రక్తదానం చేపించారు. ఈ సందర్భంగా సంస్థ పౌండర్ ప్రసాద్, రసూల్‌లు అడిగిన వెంటనే చదువుకుంటూ పార్ట్ టైం జాబ్‌గా కరెంట్ బిల్ కలెక్టర్ సుహెల్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో రైట్ హ్యాండ్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ పురం ప్రసాద్ ట్రస్ట్ సభ్యుడు అఖిల్, విజయ్, హృదయనాద్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు సభ ఏర్పాట్లను పరిశీలించిన అమీర్‌బాబు

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : ఈ నెల 25 న కడప నగర పరిధిలోని ఎయిర్పోర్ట్ వద్ద తెలుగుదేశం పార్టీ నిర్వహించనున్న రాయలసీమ జోన్ సభ, ఏర్పాట్లను కడప నియోజకవర్గ ఇన్చార్జ్ అమీర్ బాబు మైనార్టీ నాయకులు నాసర్ అలీ పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి రెహమాన్ పరిశీలిం చారు. సభ ఏర్పాట్లు, పార్కింగ్, భోజన సౌకర్యం కల్పించే స్థలాలను పరిశీలించారు. సభ జరిగే ప్రాంతం, పార్కింగ్, భోజన స్థలాల వద్ద మార్పులు, చేర్పులను సూచించారు ఈ సందర్భంగా అమీర్ బాబు మాట్లాడు తూ చంద్రబాబు సభ విజయవంతం కావాలని ప్రజలందరికీ సౌకర్యార్థంగా అన్ని ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలిపారు.

మహేశ్వర్ రెడ్డి మృతి బాధాకరం: కాంగ్రెస్

విశాలాంధ్ర-కడప: పులివెందుల మండలం ఆర్ తుమ్మలపల్లి గ్రామంలో గంగమ్మ జాతర సందర్భంగా ఏర్పాటుచేసిన సిరి బండి చక్రాల కింద పడి జడ్పిటిసి మహేశ్వర్ రెడ్డి మృతి చెందడం బాధాకరమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇన్‌చార్జి వేలూరు శ్రీనివాసరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాదికొక మారు తుమ్మలపల్లె గ్రామంలో గ్రామస్తుల ఆరాధ్య దైవమైన గంగమ్మ జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ క్రమంలోనే ఆదివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సిరిబండి కార్యక్రమం ప్రారంభించారని అయితే సిరిబండిపై ఉన్న మహేశ్వర్ రెడ్డి ప్రమాదవశాత్తు రథ చక్రాల కింద పడి మృతి చెందడం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ఆయన వెల్లడించారు మహేశ్వర్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కుటుంబ సభ్యులకు సానుభూతిని ప్రకటించారు.

నేడు గండికి బాలబ్రహ్మానంద స్వామీజీ రాక

విశాలాంధ్ర-కడప: పులివెందుల నియోజకవర్గం చక్రాయ పేట మండలం ప్రముఖ పుణ్యక్షేత్రమైన గండిక్షేత్రానికి మంగళ వారం నైమిశారణ్యం పీఠాధిపతులు, హిందూ ధార్మిక సేవా సమితి అధ్యక్షులు బాలబ్రహ్మానంద సరస్వతి స్వామీజీ విచ్చేస్తున్నట్లు ఊతో ముకుందరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ముకుందరెడ్డి మాట్లాడుతూ స్వామిజీ హనుమాన్ చాలీసా ఆంజనేయస్వామి తత్వం గురించి ప్రవచనం చేస్తారన్నారు. భక్తాదులు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయలని ఆయన కోరారు.

విశాలాంధ్ర
అన్నమయ్య జిల్లా



పోలీసు కుటుంబానికి రూ.2 లక్షల ఆర్థిక సాయం: ఎస్పీ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అనారోగ్యంతో మరణించిన జి. సుబ్బారాయుడు (బార్బర్-5623) కుటుంబానికి జిల్లా ఎస్. పి హర్షవర్ధన్‌రాజు రూ.2 లక్షల ఆర్థిక సాయాన్ని అందచేశారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జి.సుబ్బారాయుడు సతీమణి సుభాషినికి ఎస్.పి ఆర్థిక సాయాన్ని చెక్కు రూపంలో ఇచ్చారు. పోలీస్ సంక్షేమంలో భాగంగా పోలీసు వితరణ నిధి నుండి ఈ ఆర్థిక సాయం చేసినట్లు తెలిపారు. ఎస్.పి మరణించిన సిబ్బంది కుటుంబ యోగక్షేమాలు విచారించారు. అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధాకరమన్నారు. అలాంటి వారికి పోలీసు శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

జాతర ఏర్పాట్లు సర్వం సిద్ధం
నేటి నుంచి గంగమ్మ జాతర

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి: :మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మ తల్లి జాతరకు ఏర్పాట్లు అన్ని సర్వసిద్ధంగా చేశారు నేటి నుంచి రెండు రోజులు పాటు జాతర అత్యంత వైభవంగా జరుగుతోంది జాతరలోకి దూర ప్రాంతాల వారు ఇప్పటికే చేరుకున్నారు భక్తుల కోసం వి వి ఐ పిల ప్రత్యేక క్యూ లైన్లు సాధారణ దర్శన క్యూలైన్లు ఏర్పాటు చేశారు ఇప్పటికే జాతర ప్రాంగణమంతా రంగులరాట్నాలు బెల్లపు చెరుకులు మట్టి కుండలు చిరు వ్యాపారస్తులు జాతరకు చేరుకున్నారు . ఆలయ కమిటీ చైర్మన్ సామల నరసింహారెడ్డి, కార్య నిర్వాహణాధికారి రవీంద్ర రాజు లు ఏర్పాటు చేశారు. ఆలయం ప్రాంగణము రాజగోపురం విద్యుత్తు అలంకరణతో అమ్మవారి ఏర్పాటు చేశారు. ఇప్పటికే జాతరకు సగం మంది భక్తులు చేరుకున్నారు. అర్ధరాత్రి నుంచి శ్రీ గంగమ్మ జాతర ప్రారంభమవుతుంది తెల్లవారి ఏడు గంటల లోపు చాగల గుట్టపల్లి గంగమ్మ జాతరకు చేరుకుంటుంది .ఇప్పటికే గొల్లపల్లి గంగమ్మ జాతరలోకి చేరుకుంది .అన్ని ఏర్పాట్లు సర్వసిద్ధంగా ఏర్పాటు చేశారు.

తారక రత్నకు ఘన నివాళి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నందమూరి తారకరత్న మృతికి ఘన నివాళులు అర్పించారు. తారకరత్న అభిమానులు, తెలుగుదేశంపార్టీ అభిమానులు,యామల సిద్దేశ్వర, వంకాయల శివయ్య, పులేల రమేష్ బాబు, తేనేపల్లి చిన్న, టైలర్ శంకర, యేదోటి ఉపేంద్ర, కార్తీక్, హరి, సింహాద్రి, సందీప్ తదితరుల ఆధ్వర్యంలో సోమవారం కోడూరు టౌన్ లోని పాత బస్టాండ్ వద్ద ఎన్టీఆర్ కాంస్య విగ్రహం వద్ద తారకరత్న చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తారకరత్న మృతిని జీర్ణించుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయంగా, చిత్రసీమ పరంగా ఎంతో భవిష్యత్తు ఉన్న అతిపిన్న వయసులో (40) సంవత్సరాలలో మరణించడం అత్యంత బాధాకరం, దురదృష్టకరమన్నారు. ఆయన మన మధ్య లేకపోయినప్పటికీ కోట్లాదిమంది అభిమానుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచి ఉంటారని కొనియాడారు. తారకరత్న మృతికి సంతాపం వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

సీబీఎస్ఈ పాఠశాలలు నిర్వహించడంలేదు

విశాలాంధ్ర-పీలేరు :- పీలేరు మండలంలోని ఏ ప్రయివేట్ పాఠశాలలో కూడా సీ.బీ.యస్.ఇ. సిలబస్ కానీ దానికి సంబందించిన పాఠశాలలు నిర్వహించడంలేదని, ఇక ముందు కూడా నిర్వహించబడడానికి ప్రభుత్వ అనుమతి లేదని, కొంతమంది ప్రయివేటు పాఠశాలల యాజమాన్యులు తమ పాఠశాలలో సీ.బీ యస్. ఇ. నిర్వహిస్తున్నామని, తమపిల్లలను మా పాఠశాలలో చేర్పించడం కోసం ప్రచారం చేస్తున్నారని , తల్లిదండ్రులు మోసపోవద్దని పీలేరు మండల విద్యాశాఖాధికారి తెలియచేశారు.

ప్రమాదంలో ఆటోడ్రైవర్‌కు గాయాలు

విశాలాంధ్ర-మదనపల్లి : విద్యుత్ స్తంభాన్ని ఆటో ఢీకొని ఓ డ్రైవర్ తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితికి చేరు కున్నాడు. ఆదివారం రాత్రి మదనపల్లిలో జరిగిన ఘటన పై పోలీసుల కథనం.. మదనపల్లి మండలం బసినికొండ నిమ్మనపల్లి రోడ్డులో కాపురం ఉంటున్న వీరాంజనేయులు 30, సొంత పని మీద ఆటోలో నిమ్మనపల్లి రోడ్డుకు వెళ్ళాడు. తిరిగి ఇంటికి వచ్చేటప్పుడు మార్గమధ్యంలో మద్యం పోటుగా తాగి ఆటో నడుపుతుండగా, బసినికొండ శనీశ్వరాలయం వద్ద రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని అదుపుతప్పి ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితికి చేరుకున్న బాధితున్ని, స్థానికులు వెంటనే జిల్లా ఆస్పత్రికి తరలించి వైద్య చికిత్సలు అందించగా చికిత్స పొందుతున్నాడు. ఘటనపై రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.

టంగుటూరులో శివపార్వతుల కళ్యాణం

విశాలాంధ్ర-నందలూరు :: మండలంలోని టంగుటూరు గ్రామంలో ఈ రోజు ఉదయం పది గంటలకు శ్రీశ్రీశ్రీ కామాక్షంబ సమేత కైలాసనాథేశ్వర స్వామి కళ్యాణం నిర్వహించనున్నట్లు కార్యనిర్వాహకులు తెలిపారు. ఈ కళ్యాణాన్ని కీర్తి శేషులు అవధానం సుబ్బ నరసింహ శర్మ (సుబ్బు స్వామి) తమ్ముళ్ళు అవధానం రాంప్రసాద్ శర్మ, అవధానం రాజశేఖర్, వారి కుమారులు అవధానం జయసింహ శర్మ, కుమార శర్మల ఆధ్వర్యంలో జరగనున్నట్లు తెలిపారు. మధాహ్నం అన్నదాన కార్యక్రమం సాయంత్రం మూడు గంటలకు రథోత్సవ కార్యక్రమం, రాత్రి తొమ్మిది గంటలకు దేవ నర్తకి పూర్తి నాటకాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. బుధవారం మధ్యాహ్నం రెండు గంటలకు బండలాగుడు పోటీలను మేడా విజయభాస్కర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వ హించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలు విరివిగా వచ్చి జయప్రదం చేయాలని కార్యనిర్వాహకులు కోరారు.

గ్రామ దేవత గంగమ్మ తల్లికి బోనాలు

విశాలాంధ్ర- రామాపురం : మండలంలోని కల్పన చెరువు పంచాయతీ గాండ్ల గుండ్లపల్లి హరిజనవాడలో ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన గంగమ్మ తల్లి ఆలయానికి సోమవారం గ్రామంలోని ప్రజలు నాగరాణి, బాబు ఆధ్వర్యంలో గంగమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. భక్తిశ్రద్ధలతో ఉదయం నుంచి గ్రామంలో అమ్మవారికి పూజలు అభిషేకాలు నిర్వహించారు. మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈకార్యక్రమానికి గ్రామంలో ప్రజలు హాజరయ్యి అమ్మవారిని దర్శించుకున్నారు.

గంగమ్మ తల్లి జాతరకు తరలి వెళ్తున్న చెరుకులు

విశాలాంధ్ర- రామాపురం : లక్కిరెడ్డిపల్లి మండలంలో ఈనెల 21. 22. మంగళ. బుధవారాలలో జరుగుతున్న గంగజాతరకు గంగమ్మ తల్లి జాతరకు చెరుకులు ట్రాక్టరులలో భారీగా తరలి వెళుతున్నాయి. ఈ జాతరకు కడప. కమలాపురం .చెన్నూరు. కాజీపేట. మైదుకూరు. చింతకొమ్మదిన్నె మండలాల నుంచి ట్రాక్టర్ల ద్వారా చెరుకులను జాతరకు తరలిస్తున్నారు.

లోక కల్యాణం కోసం వీరభద్రాలయంలో చండీహోమం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి లో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం భద్రకాళి సమేత శ్రీ వీరభద్రాలయంలో అత్యంత వైభవోపేతంగా బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల లో భాగంగా సోమవారం లోక కళ్యాణంకోసం చండీ హోమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, స్థానిక ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డికి ఆలయ కమిటీ చైర్మన్ పోలంరెడ్డి విజయ, మున్సిపల్ వైస్ చైర్మన్ దశరథ రామిరెడ్డి, ఈఓ రమణా రెడ్డిల ఆధ్వర్యంలో పూర్ణకుంభ స్వాగతం పలికారు. వేదపండితులు అయిన కర్నూలు జిల్లా నంద్యాల నందుల మఠం నకు చెందిన శశిభూషణ సిద్ధాంతి బృందం వేదమంత్రోచ్చర ణలతో హోమం నిర్వహించారు. హోమాన్ని భక్తి శ్రద్ధలతో , శాస్త్రోక్తకంగా నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. భద్రకాళీ వీరభద్రులకు శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక పూజలు: భద్రకాళీ సమేత వీరభద్రులకు ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందించి దుస్సాలువతో శ్రీకాంత్ రెడ్డిని సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ లోకకల్యాణం కోసం హోమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి వారి ఆశీర్వాదాలుతో ప్రజలందరూ సుఖ సంతోషాలుతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు.

మాడ వీధులు నిర్మాణం కావడం హర్షదాయకం : వీరభద్ర స్వామి ఆలయానికి మాడ వీధుల నిర్మాణాలు పూర్తి కావడం హర్షదాయకమని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.ఆలయంలోని అభివృద్ధి పనులును శ్రీకాంత్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ గిరీష సతీమణి స్నేహశ్రీ ,జిల్లా దేవాదాయ శాఖాధికారి విశ్వనాథ్, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు పబ్బిశెట్టి సురేష్,రామాపురం జెడ్ పి టి సి మాసన వెంకట రమణ, సుగవాసి శ్యామ్,సాయి ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ సుధాకర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ సంజీవ రెడ్డి, సర్పంచ్ జనార్దన్ రెడ్డి,శ్రీధర్,సుకుమార్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు సురేష్, నాగభూషణం, రత్నశేఖర్ రెడ్డి, మున్సిపల్ ఆర్ ఐ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలను పటిష్టంగా నిర్వహించాలి: కలెక్టర్

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ను పటిష్టంగా నిర్వహించాలని అధికారులను జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ ఆదేశించారు. సోమవారం విజయవాడ నుండి ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి జిల్లాల కలెక్టర్లు మరియు జాయింట్ కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిబంధనలను తప్పక పాటించాలన్నారు. పట్టభద్రుల, ఉపాధ్యాయుల క్లెయిమ్స్ డిస్పోజల్ పెండింగ్ లేకుండా త్వరగా పూర్తి చేయాలని ఎన్నికల అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్, ఎంసిసి టీంలు పటిష్టంగా నిఘా ఉంచాలని ఆదేశించారు. మండల స్థాయి ఎంసీసీ టీములు నివేదికలను ఎప్పటికప్పుడు అందించాలన్నారు. ఎన్నికల విధుల పట్ల చాలా అప్రమత్తంగా ఉండాలన్నారు.

మదనపల్లికి మళ్ళీ నేనే ఎమ్మెల్యే: షాజహాన్ బాష

విశాలాంధ్ర-మదనపల్లి : మదనపల్లికి మళ్లీ నేనే ఎమ్మెల్యేనని మదనపల్లి మాజీ ఎమ్మెల్యే షాజహాన్ భాష అన్నారు. మదనపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సాధారణ భాష మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ తరఫున తాను మదనపల్లి ఎమ్మెల్యేగా ఉన్నన్నాళ్లు కనీవిని ఎరుగని రీతిలో అభివృద్ధి చేశానని చెప్పారు.. గుడులు, బడులు, చర్చిల అభివృద్ధితో పాటు రోడ్లు డ్రైన్లను సుమారు 1000 కోట్లతో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే అంటే ఒక్కసారి అయినా అని ప్రజలే బహిరంగంగా చెబుతున్నట్లు చెప్పారు. ఇప్పటికీ ఎనలేని గౌరవం తనపై ప్రజలు చూపిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు ఏ ఎమ్మెల్యే కూడా తాను చేసినంత అభివృద్ధి మదనపల్లిలో ఇప్పటివరకు చేయలేదని ప్రస్తుత ఎమ్మెల్యేల పనితీరును తప్పుపట్టారు. మదనపల్లె ఎమ్మెల్యేగా ఆరు నెలల తర్వాత మళ్ళీ తానే వస్తున్నానని తెలిపారు. ఎన్నికల ముందు, ఎన్నికలు తరువాత మరోలా వ్యవహరించడం తనకు చేతకాదని చెప్పారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు షంషీర్ భాష, శ్రీనివాసులు, మేడిపల్లి శంకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర -రామసముద్రం: మండలంలోని ఆర్ నడుంపల్లి పంచాయతీ లోని కొండపై వెలసిన వాలీ శ్వర స్వామికి మూగవాడి గ్రామంలో వెలిసిన పుండీ ఈశ్వర స్వామికి శివరాత్రి పర్వదినము పురస్కరించుకొని సోమవారం అత్యంత వైభవంగా రథోత్సవాలు నిర్వహించారు కాప్పల్లి మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి కుటుంబం భక్తులకు పెద్ద ఎత్తున ఉచిత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన 20 సంవత్సరాల నుండి వాలీస్వర స్వామి రథోత్సవం నాడు తన తండ్రి ఈరగలప్ప అన్నదాన కార్యక్రమం నిర్వహించే వారిని ఆనవాయితీని తమ కుటుంబం కొనసాగిస్తున్నట్లు తెలిపారు అలాగే మల్లెల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మల్లెల నాగిరెడ్డి మల్లెల నరేందర్ రెడ్డి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు మూగవాడి లోనూ భక్తులకు ఉచిత అన్నదానం నిర్వహించారు చుట్టుపక్కల గ్రామాల నుండి కర్ణాటక రాష్ట్రం నుండి భక్తులు పెద్ద ఎత్తున రథోత్సవంలో పాల్గొని తమ మొక్కులను తీర్చుకున్నారు.

తారకరత్నకు ఘన నివాళులు

విశాలాంధ్ర -రాజంపేట : గత నెల 27వ తేదీన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో పాల్గొన్న నందమూరి తారకరత్న గుండెపోటుకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన దిగ్భ్రాంతికి గురిచేసిందని ఎన్నారై టిడిపి అధ్యక్షులు కువైట్ అక్కిలి నాగేంద్ర, ప్రధాన కార్యదర్శి మారోతు మల్లికార్జున అన్నారు. ఆదివారం కువైట్లో ఓమరియా గార్డెన్ నందు ఆయన చిత్రపటానికి పూల మాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనే యువ నాయకుడు తారకరత్న మృతి చెందడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై కువైట్ టిడిపి నాయకులు సుబ్బరాయుడు, పిడికిట శ్రీనివాస్ చౌదరి,శంకర్ యాదవ్,బీసీ నాయకులు కొలపనేని రమేష్, ముస్తా ఖాన్, శ్రీనివాసులు,తేజ రామ్, వేణు పాల్గొన్నారు.

ఏఐటీఎస్‌లో టెక్ మార్తన్ ప్రోగ్రామ్ పోస్టర్ విడుదల

విశాలాంధ్ర -రాజంపేట : స్థానిక అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల, రాజంపేట నందు మార్చి 9వ తేది నుంచి 11వ తేది వరకు జరగబోయే టెక్ మార్తన్ ప్రోగ్రామ్ పోస్టర్ల ను కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చొప్పా అభిషేక్ రెడ్డి సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా చొప్పా అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ ఈ మెగా ఈవెంట్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కృత్రిమ మేథస్సు(ఏఐ), ఇంటర్నేట్ విషయాలు (ఐఓటీ), ఎక్సటన్సబుల్ మార్క్ ఆఫ్ లాంగ్వేజి (ఎక్స్ఎంఎల్), డేటా విశ్లేషణ(డీఏ) అనే అంశాలపై పోటీలు నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ వెల్లడించారు. మొదటి బహుమతి క్రింద రూ. 25వేలు, ద్వితీయ బహుమతి క్రింద రూ. 15వేలు, తృతీయ బహుమతి రూ. 10లు గెలుపొందిన విద్యార్థులకు అందజేయడం జరుగుతుందని కార్యక్రమ కన్వీనర్ డాక్టర్ ఎం సుబ్బారావు, హెచ్ఓడీ అండ్ డీన్ స్టూడెంట్ ఆఫ్ అఫైర్స్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీన్ ఆఫ్ అకాడమిక్స్ డాక్టర్ ఎన్ మల్లికార్జున రావు, ప్లేస్ మెంట్ ఆఫీసర్ కె శ్రీనివాసరావు, కో-ఆర్డినేటర్ ఎస్ఎండీ రఫీ, పరిపాలనాధికారి నూకా సుబ్బారెడ్డి, అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ టి రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

యువగలం పాదయాత్రను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పీలేరు: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి నారా లోకేష్ తలపెట్టిన యువగలం పాదయాత్రను విజయ వంతం చేయాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి నాయ కులు, కార్యకర్తలకు సూచించారు. సోమవారం నగిరిపల్లిలో నియోజకవర్గం లోని అన్ని మండలాల నాయకులు కార్యకర్తలతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న కష్ట నష్టాలను తెలుసుకోవడానికి నారా లోకేష్ యువ గళం పేరుతో పాదయాత్ర నిర్వహిస్తున్నారని ఆ యాత్ర మార్చి మొదటి వారంలో పీలేరు నియోజకవర్గంలో కలికిరి వాయల్పాడు పూర్తయి చేరుకునే వరకు ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేసే బాధ్యత అని తెలిపారు. తర్వాత వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ప్రతిపాదించిన శ్రీకాంత్ గెలుపుకు కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు నిజాముద్దీన్, సీనియర్ నాయకులు సహదేవ రెడ్డి, వేంపల్లి అబ్దుల్ ఖాదర్, వాటర్షెడ్ రవి, వాసునూరు చంద్రశేఖర్, జనార్దన్ గౌడ్, అఫ్రోజ్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు జీరో బాలన్స్ ద్వారా అకౌంట్‌లు

విశాలాంధ్ర-గాలివీడు: ఏపీజీబీ బ్యాంకులలో అన్ని రకాల పాఠశాలల్లోని విద్యార్థిని విద్యార్థులకు జీరో బ్యాలెన్స్ ద్వారా అకౌంట్లను ఓపెన్ చేస్తున్నామని బ్యాంకు మేనేజర్ బాలాజీ పేర్కొన్నారు. సోమవారం నూలివీడులోని ఆవుల రెడ్డిగారిపల్లెలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో ఆర్థిక అక్షర రాస్యతపై విద్యార్థులకు కళాజాత ద్వారా అవగాహణ సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీజీబీ బ్యాంకు ద్వారా డిపాజిట్ దారులకు అత్యధిక వడ్డీని అందజేస్తున్నా మని స్పష్టం చేశారు.అవసరమైన వారికి బంగారు రుణాలు, ట్రాక్టర్ లోన్లు,ఎడ్యుకేషనల్ లోన్లు, హౌసింగ్ లోన్లు వంటివి ఇస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాజాత సభ్యులు మరియు బ్యాంకు సిబ్బంది శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

ఆహార పొట్లాలు పంపిణీ

విశాలాంధ్ర-చిట్వేలి : గణేష్ హొటల్ (ఓం శివ కేశవ చిట్వేలు మెయిన్ రోడ్డు పాత బస్టాండ్) యజమాన్యం వారు ప్రతి సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. యాచకులు, నిరుపేదలకు, పారిశుధ్య కార్మికులకు అన్నదానం పొట్లాలు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో చిట్వేలి మానవతా సేవా సంస్థ అధ్యక్షులు కుంభగిరి ముని రావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో టిడిపి కార్యకర్తలు వైసీపీలో చేరిక

విశాలాంధ్ర-పీలేరు :పీలేరు మండలం ముడుపుల వేముల గ్రామంలో ఉన్న టిడిపి ముఖ్య కార్యకర్తలు పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సమక్షంలో వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. పీలేరు మాజీ ఎమ్మెల్యే జీవి శ్రీనాథ్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతల మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులై టిడిపి నుంచి వైసీపీలో చేరడం జరిగిందని ఇది ఎంతో శుభసూచకమని రానున్న ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు.ఏపీ డీఎంసీ డైరెక్టర్ హరీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీనాథ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పీలేరు మండల కన్వీనర్ దండు జగన్మోహన్ రెడ్డి, జడ్పిటిసి ఏపీ రత్న శేఖర్ రెడ్డి, పీలేరు సర్పంచ్ హబీబ్ భాష, కో ఆప్షన్ సభ్యులు షఫీ,ఎంపీటీసీలు వార్డు సభ్యులు సుంకర చక్రధర్(చక్రి), ద్వారకానాధ రెడ్డి,లోకానాధ రెడ్డి,విక్టరీ వెంకటరమణారెడ్డి, శ్రీనాథరెడ్డి, శోభారాణి జైపాల్ రెడ్డి, కాలనీ చిన్న, అభిద్,షబ్బీర్, మునీర్,షాకీర్,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

యువత సత్ప్రవర్తన తోనే బంగారు భవిష్యత్తు

విశాలాంధ్ర-మదనపల్లి: సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ కేశప్ప. అన్నమయ్య జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఐపీఎస్ వారి ఆదేశాల మేరకు మదనపల్లి పట్టణంలోని శ్రీ జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాలు వాటి వల్ల జరిగే అనర్థాలు యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ సెమినార్ నందు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.విద్యార్థులు చదువుకునే దశలో ఎలాంటి మత్తు పదార్థాలకు బానిస కాకుండా తల్లితండ్రులు కలలు కన్న బంగారు భవిష్యత్తు కోసం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుంటుందని ఆయన హెచ్చరించారు.మదనపల్లి టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎస్ మురళీకృష్ణ గారు మాట్లాడుతూ మత్తు పదార్థాలు మరియు మాదకద్రవ్యాల వినియోగం వల్ల జరిగే అనర్థాలను వివరిస్తూ యువత తమ విలువైన బంగారు భవిష్యత్తును ఎవరు తమ చేజేతులా నాశనం చేసుకోరాదని ఆయన సూచించారు.మదనపల్లి తాలూకా సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ సత్యనారాయణ గారు మాట్లాడుతూ తల్లిదండ్రులు పడే కష్టాలను విద్యార్థులు గుర్తించుకొని సత్ప్రవర్తనతో మెలగాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో మదనపల్లి విఎస్సార్ గ్రూప్స్ అధినేత శ్రీ సుధాకర్ రెడ్డి గారు విద్యార్థుల జీవితాలకు ఉపయోగపడే విలువైన సూచనలు తెలియజేశారు ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి రమాదేవి అధ్యాపక బృందం పాల్గొన్నారు.

లక్ష్మీ నరసింహ స్వామిగుడి అభివృద్ధికి విరాళం

విశాలాంధ్ర - సుండుపల్లి : మండలం పొలిమేరపల్లి గ్రామపంచాయతీ నగిరి వద్ద కొండపై వెలిసిన ఎంతో మహిమలు గల పురాతన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ అభివృద్ధికి పొలిమేరపల్లి గ్రామ పంచాయతీకి చెందిన ప్రముఖులు వైసిపి సీనియర్ నాయకులు శ్రీనివాసులు రెడ్డి 50వేల 116 రూపాయలు విరాళం ఇవ్వగా, నారాయణ రాజు 20వేల 116 ఫెయిల్ పెడతారా రూపాయలు, వెంకటరావు రెడ్డి, దామోదర్ నాయుడు, గంగాధర్, వెంకటరామరాజు, నాగరాజు, రఘురాం రాజు, రఘునాథ్ రెడ్డి ఆలయ నిర్మాణానికి విరాళనిచ్చారు. అలాగే కొత్త వడ్డేపల్లికి చెందిన బత్తల సాంబశివ ఆలయ మండపానికి (పాలిష్)బండ లను విరాళం ఇచ్చారని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు.

ఎమ్మెల్సీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించండి

విశాలాంధ్ర-నందలూరు :: మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని గ్రౌండ్ ప్రాంగణంలోని షాది ఖానా నందు నందలూరు మండలం ప్రజా పరిషత్ అధ్యక్షులు మేడా విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పట్టభద్రుల సంస్థ గత ఎన్నికల గురించి సమీక్ష సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. వైయస్సార్సీపి బలపరిచిన పశ్చిమ రాయలసీమ పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నుపూస రవీంద్రారెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించవలసిందిగా సమావేశంలో హాజరైన ప్రతి ఒక్క నాయకునికి ఆయన అభ్యర్థించారు. ఎవరైనా పట్టబద్రులు తమ ఓటుని రిజిస్టర్ చేయించుకోలేక పోయి ఉంటే వారికి ఈనెల 23వ తేదీ అర్ధరాత్రి వరకు రిజిస్టర్ చేసుకునే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ, గొబిళ్ళ త్రినాథ్, సయ్యద్ అమీర్, హాల్ మస్తాన్, మున్వర్ భాష, నడివీధి సుధాకర్, ఎంపీటీసీ సోమిశెట్టి ప్రభాకర్ , పెంచలకోన నరసింహ స్వామి టెంపుల్ డైరెక్టర్ బుజ్జి రెడ్డి గుండు జనార్దన్ రెడ్డి, గుండు గోపాల్ రెడ్డి శేషయ్య యాదవ్, సచివాలయం కన్వీనర్లు వల్లూరు సుమన్ మాధవి లతా రెడ్డి, శ్రీవాణి మైనారిటీ కన్వీనర్ మన్సూర్ అలీ ఖాన్, నాని, కాకి చంద్ర, సల్మాన్, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సౌమ్యనాథ ట్రస్ట్‌కు రూ.50 వేలు వితరణ

విశాలాంధ్ర-నందలూరు :: శ్రీ సౌమ్యనాథసేవ ట్రస్ట్ శాశ్వత అన్నదాన పథకము నకు తిరుపతి ఎలైట్ హాస్పిటల్ అధినేత డాక్టర్ బాలసుబ్రమణ్యం తండ్రి కీర్తిశేషులు ఆవుల సుబ్బ య్య జ్ఞాపకార్థం తల్లి లక్ష్మీనరసమ్మ 50,116/ రూపాయలను సోమవారం ట్రస్ట్ అధ్యక్షులు ఎద్దుల సుబ్బరాయుడు మరియు కోశాధికారి చక్రాల రామసుబ్బన్నలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలయానికి విచ్చేసే భక్తులకు అన్నదానం చేయడం ఎంతో పుణ్య కార్యంగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమములో ట్రస్ట్ సభ్యులు పల్లె సుబ్రహ్మణ్యం, జంగం శెట్టి, వెంకటసుబ్బయ్య, లంకయ్య గారి సుబ్బరామయ్యలు పాల్గొన్నారు.

భవిష్యత్తు కర్తవ్యానికి పునాది ఉద్యమ నేతల గెలుపు



విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఉద్యమ నేతల గెలుపు భవిష్యత్తు కర్తవ్యానికి పునాది అని ఎఐటియుసి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు తుమ్మల రాధాకృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం సిపిఐ పార్టీ కార్యాలయంలో జరిగిన శాసనమండలి ఎన్నికల్లో పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ పోతుల నాగరాజుల గెలుపు కోసం జరిగిన సన్నాహ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ఎనలేని పోరాటాలు కొనసాగించి ఎవరు అధికారంలో ఉన్న తటస్థంగా నిర్మాణాత్మకంగా ఉంటూనే నిర్మోహమాటంగా ఉపాధ్యాయ సమస్యలను ఎత్తిచూపగల ధైర్యశాలి కత్తి నరసింహారెడ్డి రెడ్డి అని కొనియాడారు. ఇలాంటి ప్రజా ఉద్యమ నేతలను మరోసారి శాసనమండలిలో గళం వినిపించడానికి మార్చిలో జరిగే పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కత్తి నరసింహారెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పేర్కొన్నారు.పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గానికి పోటీ చేస్తున్న అభ్యర్థి సామాజిక ఉద్యమ నేతగా పోతుల నాగరాజు కూడ విద్యార్థి దశ నుంచే అనేక పోరాటాలు నిర్వహించి విద్యార్థుల సమస్యల పరిష్కారానికి జైలు జీవితాలు గడిపిన ఉద్యమ నాయకుడు అన్నారు. ఈ సమావేశంలో ఏఐటియుసి ఏరియా కార్యదర్శి మాదిరాజు గంగాధర్, పాల్గొన్నారు.

వడదెబ్బ..నివారణ చర్యలపై అవగాహన

విశాలాంధ్ర-పీలేరు: పెరుగుతున్న పగటి అధిక ఉష్ణోగ్రతల దృశ్య వచ్చే వడదెబ్బ (సన్ స్ట్రోక్) కు సరైన సమయంలో తగిన చికిత్స తీసుకోకపోతే ప్రాణాంతకమని డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ తెలిపారు. సోమవారం మేళ్లచెరువు గ్రామంలో, ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలకు వడదెబ్బ నివారణ చర్యలు అంశముపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎండ వేడిమికి ఎవరికైనా చమటలు పట్టకపోవడం,నీటి దప్పికి,కళ్ళు బైర్లు కమ్మడం, శరీర ఉష్ణోగ్రత పెరగడం, వణుకు పుట్టడం, కలవరింతలు, ఫిట్స్ లేదా అపస్మారక స్థితి, మొదలుకు లక్షణాలను వడదెబ్బగా భావించాలని తెలియజేశారు, అలాంటి వ్యక్తిని వడదెబ్బగా అనుమానించి తక్షణం నీడ గల ప్రదేశానికి చేర్చి చల్లని నీటితో తడిపిన బట్టతో శరీర ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయికి వచ్చే వరకు శరీరమంతా తుడవాలని,తరువాత ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోజ్ ద్రావణం, ఓరల్ హైడ్రేషన్ ద్రావణము (ఓ ఆర్ ఎస్) కొద్ది కొద్దిగా త్రాగించి మెరుగైన చికిత్స నిమిత్తం, దగ్గర్లోగల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని,స్పృహ తప్పిన వడదెబ్బ బాధితునికి ఎలాంటి ద్రవాహారాలు ఇవ్వరాదని,నిర్లక్ష్యం వహించకుండా ఆసుపత్రికి తరలించాలని డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుబ్రమణ్యం, హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, పి.హెచ్.ఎన్. వెంకట సుబ్బమ్మ, పర్యవేక్షకులు కృష్ణయ్య, ఏఎన్ఎం నాగవేణి,డేటా ఎంట్రీ సుధ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించిన ఎంపీడీవోను సస్పెండ్ చేయాలి

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుక్కే విశ్వనాథ నాయక్ డిమాండ్

విశాలాంధ్ర - సుండుపల్లి : ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడిన ఎంపీడీవో రామచంద్రను సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చినట్లు.. భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బుక్కే విశ్వనాథ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ సుండుపల్లె మండలం లో మాత్రం ఎన్నికల కోడ్ను ఉల్లంఘిస్తూ స్వయాన సుండుపల్లి మండల అభివృద్ధి అధికారి రామచంద్ర ప్రజా ప్రతినిధులలో రాజంపేట శాసనసభ్యులతో తమ పరిధిలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు పంచాయతీ కార్యదర్శులు వాలంటీలను సమావేశం కు పిలుచుకొని సమావేశం నిర్వహించుకోవడం ఎన్నికల ఉల్లంగనేనని అందులో భాగంగానే ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న ప్రజా ప్రతినిధుల సమావేశానికి వాలంటీలను పంచాయతీ కార్యదర్శులను ప్రతి ఒక్కరు హాజరుకావాలని వాట్సప్ గ్రూపుల్లో స్వయానా వాయిస్ మెసేజ్ లు పెట్టి జారీ చేయడం సిగ్గుచేటు అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కూడా స్పందిస్తూ.. ఎన్నికల ఉల్లంఘన చేసిన అధికారికి తప్పకుండా సస్పెండ్ చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో దళితక్కుల పోరాట కమిటీ జిల్లా అధ్యక్షులు మండ్యం సుధీర్ కుమార్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్దిగాల శ్రీనివాసులు,రైతు సంఘం జిల్లా కార్యదర్శి ముంగిమల రంగారెడ్డి,అఖిలభారత యువజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల వెంకటేశు , ఏఐటీసు నాయకులు పుల్లయ్య రమణ తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలలో యూరియా రూ. 400

- లబోదిబోమంటున్నా రైతులు
- చూసీ చూడనట్లుగా ఉంటున్న అధికారులు

విశాలాంధ్ర -మదనపల్లి: రైతన్నలకు ఆదుకోవాలని ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ఎన్నో సబ్సిడీలు ప్రవేశపెట్టినా అవి దళారులు కబళిస్తున్నారు. యూరియా పై గతంలో విశాలాంధ్ర పత్రికలో అనేక కథనాలు వెలుపడ్డాయి వాటిపై గుర్రంకొండ మండల సర్వసభ సమా వేశంలో సుదీర్ఘంగా చర్చించారు అనంతరం రైతులకు ఇబ్బంది లేకుండా యూరి యాను ప్రతి ఆర్బికేలో అందుబాటులో ఉండాలని అధికారులకు ఆదేశించడంతో కొంతకాలం రైతులకు ఇబ్బంది లేకుండా సరఫరా అందించారు గుర్రంకొండ మండల రైతుల వివరణ మేరకు వివరాలు ఇలా ఉన్నాయి వారం రోజుల నుంచి యూరియా కొరత ఏర్పడంతో ఫర్టిలైజర్స్ దుకాణం దారులు ఆసరాగా తీసుకొని సోమవారం 400 రూపాయలకు బస్తా యూరియా అమ్మడంపై రైతులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు ప్రభుత్వం ధర నిర్ణయం ప్రకారం 270 రూపాయలు దుకాణాల అమ్మాలి అయితే ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కి బస్తాపై 130 రూపాయలు అధికంగా తీసుకోవడంపై రైతులు ఆవేదన వెలుపిస్తున్నారు. వ్యవసాయ అధికారి రత్నమ్మకు మండలంలో నెలకొన్న యూరియా అత్యధిక ధరలపై వివరణ కోరగా ఏ దుకాణంలో అమ్ముతున్నారు తెలిపితే విచారణ చేపడతానని ఆమె తెలిపారు.

జెపికి అప్పర్ భద్రపైన ప్రేమ.. లేక అధికార వ్యామోహమా?

అప్పర్ భద్ర నిర్మాణం బిజెపి అధికార భద్రత కోసమే: సీపీఐ

విశాలాంధ్ర- మదనపల్లి రూరల్: తుంగభద్రా ఎగువ ప్రాంతంలో నిర్మిస్తున్న అప్పర్ భద్ర నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డిఓ కివినతిపత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి ఎల్ నరసింహులు మాట్లాడుతూ తుంగభద్ర ఎగవ ప్రాంతంలో ఎగువ భద్రను నిర్మిస్తే రాయలసీమ ప్రాంతంకు చుక్క నీరు కూడా రాదని,ఎడారిగా మారుతుందన్నారు. బిజెపి ప్రభుత్వానికి కర్ణాటక రాష్ట్రం పైన ప్రేమ కాదని,ఎగువ భద్రా నిర్మాణం కేవలం వాళ్ల రాజకీయ ప్రయోజనం కోసమే తప్పా వేరొకటి కాదన్నారు. బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక హెూదా కానీ,విభజన హామీలు గాని ఇవ్వలేదని,పోలవరం ప్రాజెక్టుకు నిధులు ఇవ్వలేదని, కేంద్ర బడ్జెట్లో రైతాంగానికి ప్రజానీకానికి సంబంధించిన అన్ని పథకాలకు కోత విధించారని, అపర భద్రకు మాత్రం 5300 కోట్లు కేటాయించడం బిజెపి రాజకీయ ప్రయోజనం కోసమే కానీ కర్ణాటక ప్రజల పైన ప్రేమతో కాదన్నారు. రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్లో కోత విధిస్తూ,రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీస్తూ,రాయలసీమ ప్రాంతాన్ని ఎడారిగా మారుస్తున్న, రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వాన్ని ఏమాత్రం ప్రశ్నించిన పరిస్థితి లేదన్నారు.జగన్మోహన్ రెడ్డి పైన ఉన్న అవినీతి కేసుల నుండి కాపాడుకోవడం కోసం రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను కేంద్రముందు తాకట్టు పెడుతున్నారన్నారు. ఎగువ భద్ర నిర్మాణాన్ని ఆపాలని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్ కు పంపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ, నియోజకవర్గ కార్యదర్శి కే మురళి, రైతు సంఘం నాయకులు కృష్ణమూర్తి, తంబయ్య శెట్టి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఎల్లమ్మ జాతర

విశాలాంధ్ర-పీలేరు: మండలంలోని ముదుపులవేములలో వైభవంగా ఓదేటి ఎల్లమ్మ తల్లి జాతర జరిగింది. ఆదివారం తెల్లవారి నుండి సోమవారం ఉదయం వరకు ఎల్లమ్మ తల్లి గుడి దగ్గర వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఎల్లమ్మ తల్లి గుడి దగ్గర హరికథ కాలక్షేపం జరిగింది. రాత్రి వీధి నాటకం ప్రదర్శింపబడింది. విద్యుత్ దీపాలుతో అలంకరించిన చాందిని బండ్లు ముదుపుల వేముల నుండి గుడి వరకు ఊరేగింపు జరిగింది. ఊరేగింపులో చెక్కభజనలు, పిల్లంగోయి వాయిద్యాలు, డ్రమ్ములు భక్తులను విశేషంగా ఆకర్షించాయి. సోమవారం సాయంత్రం దిగువ ఎల్లంపల్లి గుడి నుండి అమ్మవారి అత్తగారిల్లు అయిన ముదుపులవేముల పెద్దపల్లికి ఊరేగింపు జరుగుతుంది. పూజా కార్యక్రమాలు పూజారి కృష్ణ స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంచూరి రంగారెడ్డి, మధుసూదన్ రెడ్డి, మంచూరి గోవర్ధన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, చక్రపాణి రెడ్డి, శ్రీరాములు రెడ్డి, రాజశేఖర్, కె.మల్లికార్జున, న్యాయవాది మల్లికార్జున, ద్వారకనాథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శివ, మదన, నరసింహులు, ముదు పుల వేముల దిగువ ఎల్లంపల్లి, ముదుపులవేముల పెద్దపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

పురుష మృగ వాహన సేవకు రూ.40 వేలు విరాళం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి పట్టణంలోని భద్రకాళి సమేత వీరభద్రస్వామి

ఆలయంలో బ్రహ్మోత్సవాల అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. బ్రహ్మో త్సవాలలో భాగంగా నిర్వహించే పురుష మృగ వాహన సేవకు హెల్పింగ్ హాండ్స్ యూత్ క్లబ్ సభ్యు లు వెంకటరమణ, శశిధర్, శ్రీనివాసులు, సంతోష్ 40 వేల రూపాయలు విరాళం గా ఆలయ చైర్మన్ విజయమ్మ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ఈఓ అర్చకులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హాండ్స్ యూత్ క్లబ్ వ్యవస్థాపకులు వెంకటరమణ గౌరవ సలహాదారులు శశిధర్ మాట్లాడుతూ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందన్నారు.

వైభవంగా రథోత్సవం

విశాలాంధ్ర -రాజంపేట: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అత్యరాల బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఆలయ చైర్మన్ వెలగచర్ల వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా కామాక్షి సమేత త్రే తేశ్వర స్వామి వారిని ఏక అలంకరణలో కొలువు తీర్చారు.అనంతరం స్వామి వార్లను రథోత్సవం పై మంగళ వాయిద్యాలను వాయిస్తూ కూర్చునబెట్టి గ్రామ పురవీధుల్లో రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సీఐ పుల్లయ్య, ఎస్సై భక్తవత్సలం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. స్వామివారి రథోత్సవాన్ని చూసేందుకు రాజంపేట మండల వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రథోత్సవం పై కొలువుదీరిన అమ్మవారిని ఊరేగించేందుకు భక్తులు పోటీపడి తాడును లాగారు.ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు గండికి బాలబ్రహ్మానంద స్వామీజీ రాక

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గం చక్రాయపేట మండలం ప్రముఖ పుణ్యక్షేత్రమైన గండిక్షేత్రానికి మంగళవారం నైమిశారణ్యం పీఠాధిపతులు, హిందూ ధార్మిక సేవా సమితి అధ్యక్షులు బాలబ్రహ్మానంద సరస్వతి స్వామీజీ విచ్చేస్తున్నట్లు ఈఓ ముకుందరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ముకుందరెడ్డి మాట్లాడుతూ స్వామిజీ హనుమాన్ చాలీసా ఆంజనేయస్వామి తత్వం గురించి ప్రవచనం చేస్తారన్నారు. భక్తాదులు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయలని ఆయన కోరారు.

మహేశ్వరరెడ్డి మృతికి ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి నివాళి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల మండలం రాయలాపురం తుమ్మలపల్లె గ్రామంలో గంగజాతర సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సిరిబండి చక్రాల కింద పడి మృతి చెందిన జెడ్పీటీసీ మహేశ్వరెడ్డికి కృష్ణా గుంటూరు జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి సోమవారం నివాళులు అర్పించారు. ఆమె మాట్లాడుతూ మహేశ్వరరెడ్డి ఆకస్మిక మృతి తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. మహేశ్వరరెడ్డి ఆత్మకు శాంతికలగాలని కోరుకుంటూ కుటుంబ సభ్యులకు ఆమె ప్రగాడ సంతాపాన్ని ప్రకటించారు.

మహేశ్వర్ రెడ్డి మృతి బాధాకరం: కాంగ్రెస్

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల మండలం ఆర్ తుమ్మలపల్లి గ్రామంలో గంగమ్మ జాతర సందర్భంగా ఏర్పాటుచేసిన సిరి బండి చక్రాల కింద పడి జడ్పిటిసి మహేశ్వర్ రెడ్డి మృతి చెందడం బాధాకరమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇన్చార్జి వేలూరు శ్రీనివాసరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాదికొక మారు తుమ్మలపల్లె గ్రామంలో గ్రామస్తుల ఆరాధ్య దైవమైన గంగమ్మ జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ క్రమంలోనే ఆదివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సిరిబండి కార్యక్రమం ప్రారంభించారని అయితే సిరిబండిపై ఉన్న మహేశ్వర్ రెడ్డి ప్రమాదవశాత్తు రథ చక్రాల కింద పడి మృతి చెందడం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ఆయన వెల్లడించారు మహేశ్వర్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కుటుంబ సభ్యులకు సానుభూతిని ప్రకటించారు.

పాఠశాలల మూసివేత విద్యారంగానికి మంచిదికాదు

ఎస్టీయు, యూటిఎఫ్ నాయకులు

విశాలాంధ్ర-బి.కోడూరు : పది మంది మంది లోపు పిల్లలు ఉన్న ప్రాథమిక పాఠశాలలను సమీప పాఠశాలల్లో విలీనం చేయాలనే ప్రభుత్వ ప్రతిపాదనలు విద్యా వ్యవస్థకు తీరని నష్టం కలిగించే ప్రమాదం ఉందని ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు పి.రమణారెడ్డి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జడ్. జయ రామయ్యలు పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం బి.కోడూరులో జరిగిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ, ప్రభుత్వ నిర్ణయంతో గ్రామీణ ప్రాంతాలలోని పాఠశాలలు కనుమరుగయి బడుగు,బలహీన, అణగారిన పేద వర్గాల వారికి విద్య దూరమయ్యే అవకాశం ఉందని తెలిపారు. గత సంవత్సరం నూతన జాతీయ విద్యా విధానం పేరుతో ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్నత పాఠశాలలకు ఒక కిలోమీటర్ లోపు ఉన్న 4250 పాఠశాలల్లోని 3,4,5 తరగతులను సమీప ఉన్నత పాఠశాలకు విలీనం చేసిందని. ఈ విలీనాన్ని రాష్ట్రవ్యాప్తంగా తల్లిదండ్రుల కమిటీలు, విద్యార్థి సంఘాలు వ్యతి రేకించినప్పటికీ, బలవంతంగా ప్రభుత్వం విద్యా వ్యవస్థ పై పాఠశాలల విలీనాన్ని రుద్దిందని దీనివల్ల బడి మానేసే పిల్లల సంఖ్య పెరిగిందని, ఇపుడు గోరుచుట్టపై రోకటిపోటులా 10 మందిలోపు ఉన్న ప్రాథమిక పాఠశాలలను మూసివేసి సమీప పాఠశాలకు విలీన చేయు ప్రక్రియ మొదలుపెట్టడం వలన 2500 ప్రాథమిక పాఠశాలలు గ్రామీణ ప్రాంతాలలో కనుమరుగవుతాయని, ప్రభుత్వం చేపట్టిన ఈ పాఠశాలల విలీన ప్రక్రియ రాష్ట్రంలోని గ్రామీణ పేద విద్యార్థులకు చదువు అందించే విధంగా లేదని వారికి పాఠశాలలను దూరం చేసి తద్వారా చదువును దూరం చేసే విధంగా ఉందని దీని వలన పేద పిల్లలు బడులు మానివేసి విద్యకు దూరమవుతారని ఇది విద్యా వ్యవస్థ లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన తిరోగామి చర్యగా భావించవలసివస్తుందన్నారు. దీనిని ఉద్యమ సంఘాలుగా తీవ్రంగా ఖండిస్తున్నామని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విలీనప్రక్రియను నిలుపుదల చేసి, ఇచ్చిన హామీ మేరకు ఉపాధ్యాయ నియామకపు డీఎస్సీ ని ప్రకటించి కొత్త ఉపాధ్యాయ నియమాకాలు చేపట్టి విద్యా వ్యవస్థను బలోపేతం చేసి పేదలకు విద్యను మరింత చేరువ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు రావలసిన 11వ పిఆర్సి బకాయిలు వెంటనే చెల్లించాలని 11 పిఆర్సి రికమండేషన్స్ ప్రకారము కేజీబీవీ పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు మినిమమ్ టైమ్ స్కేలు అమలు చేయాలని,అధికారంలోకి వచ్చిన వెంటనే వారం రోజుల్లో రాష్ట్రంలో సిపిఎస్ రద్దు చేస్తానని హామీ ఇచ్చారని, తను ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో వెంటనే సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని దేశంలోని సిపిఎస్ రద్దుకు ఎటువంటి హామీ ఇవ్వని రాజస్థాన్, చతిస్గడ్ పంజాబ్, జార్ఖండ్ వంటి రాష్ట్రాలు సిపిఎస్ రద్దు చేసి వారి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఓపిఎస్ అమలు చేస్తున్నారని కావున ముఖ్యమంత్రి మన రాష్ట్రంలో కూడా వెంటనే సిపిఎస్ రద్దు చేయాలని లేనిపక్షంలో రాష్ట్రంలో సిపిఎస్ రద్దుకై పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు, యుటీఎఫ్ నాయకులు బాలరాజు, చంద్రశేఖర్, రామచంద్రారెడ్డి, రమణమూర్తి, పుల్లయ్య, రాజగోపాల్ రెడ్డి, కుమార్ బాబు, పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని గెలిపించండి

టీడీపీ నేత చమర్తి జగన్ రాజు

విశాలాంధ్ర -రాజంపేట : తెలుగుదేశం పార్టీ బలపర చిన పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని గెలిపించాలని ప్రముఖ విద్యావేత్త, రాజంపేట టిడిపి సీనియర్ నాయకులు చమర్తి జగన్ రాజు యువతకు పిలుపునిస్తూ కోరారు. సోమవారం రాజంపేట నియోజకవర్గ కేంద్రంలోని వీరబల్లి మండలంలోని, మట్లి గ్రామం, వడ్డెపల్లెలో టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా జగన్ రాజు మాట్లాడుతూ నిరుద్యోగ యువత కోసం ముందుండి పోరాడే టిడిపి నాయకుడు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని గెలిపించాలని యువతకు విజ్ఞప్తి చేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఉద్యోగులు, నిరుద్యోగులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రతి ఒక్కరూ ఆలోచించి తెలుగుదేశం పార్టీ బలపరచిన ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి కి అండగా నిలిచి గెలిపించాలన్నారు.ఆయన వెంట మట్లి టిడిపి నాయకులు గుదే నాగార్జున, బండి రమణయ్య, లక్ష్మయ్య, రాంప్రసాద్ నాయుడు, నందకుమార్ నాయుడు, బాబు నాయుడు, నారా లోకేష్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు దేరంగుల అనిల్, శశి కిరణ్, హరి, శ్రీను, సంకారపు జగదీష్, అబ్బూరి నవీన్ కుమార్, నాగమణి, మండల ఉపాధ్యక్షులు ఆంజనేయులు, బీసీ నాయకులు సుధాకర,ఐ టి డి పి యువత పవన్, వినయ్, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

రెండోరోజు దుకాణాల తనిఖీ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో రెండోరోజు వివిధ దుకాణాలపై మున్సిపల్ అధికారులు తనిఖీ చేపట్టారు. ఆదివారం పలు దుకాణాలు (మాంసం, హెూటళ్లు)లపై దాడులు చేసి ప్లాస్టిక్ వాడుతున్న ఓ హెూటల్ యజమానికి హెచ్చరికలు జారీ చేశారు. సోమవారం కూడా మున్సిపల్ కమిషనరు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఈ దాడులు కొనసాగించారు. నరసింహారెడ్డి మాట్లాడుతూ పురపాలక సంఘం నుందుసింగిల్ యుస్ ప్లాస్టిక్ నిషేధం విధించటం జరిగిందన్నారు. ఇకపై దుకాన దారులు ఎవరూ ప్లాస్టిక్ కవర్లు గానీ ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వాడకం అమ్మకం జరపరాదన్నరు.అట్లు జరిపిన వారిపై కటిన చర్యలు తీసుకోవడం కాకుండా సదరు వ్యాపార ట్రేడ్ లైసెన్స్ ను రద్దు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తీవ్రంగా హెచ్చరించారు..అలాగే మాంసపు అంగల్ల యజమానులు ఇష్టా రాజ్యంగా మాంసపు రేట్లు అమ్మడం సరికాదన్నారు.స్వచ్ఛ పులివెందులకు ప్రతి ఒక్కరూ సహకరించ వలసినదిగా కోరారు.

నాలుగులైన్ల రహదారి ఆటంకాలను నియంత్రించండి

- వ్యాపార సముదాయాలు రోడ్డుకడ్డుగా వాహనాల పార్కింగ్ పై అభ్యంతరం
- చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు ఫిర్యాదు

విశాలాంధ్ర-గాలివీడు : మండలకేంద్రంలో నాలుగులైన్ల రహదారి లక్ష్యాలకు ఆటంకం సృష్టిస్తూ రోడ్డుకడ్డుగా వాహనాలను పార్కింగ్ చేస్తున్న వ్యాపార సముదాయలు, వాహనదారులపై చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు గొట్లమిట్ల శ్రీనువాసులు సోమవారం స్పందన కార్యక్రమంలో కలెక్టర్ ను కలసి వినతిపత్రం సమర్పించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలివీడు పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కార దిశగా రహదారి అభివృద్ధిలో భాగంగా రూ. 7 కోట్ల రూపాయలు నిధులు వెచ్చించి డివైడర్లను ఏర్పాటు చేసి నాలుగులైన్ల రహదారి పనులు ముగింపు దశకు చేరుకున్నా కొందరు స్థానికులు, దుకాణదారులు,వాహనదారులు నిర్లక్ష్యధోరణితో ఫుట్ పాత్ ను దాటి రోడ్డుకడ్డుగా వాహనాలను పార్కింగ్ చెయ్యడంతో 108 వాహనాలు వెళ్లలేక,ప్రమాదాల భారిన పడుతూ తీవ్ర సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తోందని పిర్యాదులో పేర్కొన్నారు.ఇలాంటి తరుణంలో నాలుగులైన్ల రహదారి కాస్తా రెండులైన్ల రహదరిగా కుచించుకుపోయి,ఇంతలా ట్రాఫిక్ సమస్య సృష్టిస్తున్న వారిపై కనీసం సచివాలయం సిబ్బంది,పంచాయతీ,రెవెన్యూ యంత్రాంగం గానీ ఆర్ అండ్ బీ అధికారులు గానీ చర్యలు తీసుకోకపోవడం దారుణమని పిర్యాదులో స్పష్టం చేశారు.వెంటనే సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర -రాజంపేట: హత్యరాల బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఆలయ ప్రాంగణంలో దాతల సహకారంతో చైర్మన్ వెలగచర్ల వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో బండలాగుడు పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు. ముందుగా ప్రత్యేక పూజలు జరిపి పోటీలను ప్రారంభించారు. బండలాగుడు పోటీల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూరల్ సిఐ పుల్లయ్య, ఎస్సై భక్తవత్సలం భారీ బందోబస్తు నిర్వహించారు. ఐదు కేటగిరీలుగా పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు ఆలయ చైర్మన్ వెలగచర్ల వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ డ్రైవర్ దారుణ హత్య

వివాహేతర సంబంధాలే కారణం

విశాలాంధ్ర- మదనపల్లి: నిమ్మనపల్లి మండలంలో ఓ ట్రాక్టర్ డ్రైవర్ అడవిలో దారుణ హత్యకు గురి అయ్యాడు. సోమవారం ఉదయం అడవి దినుసులకు వెళ్లిన వ్యక్తులు కుళ్ళిన మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. గారబురుజు గొల్లపల్లి వద్ద కలకలం రెపన ఘటనకు సంబంధించి, నిమ్మనపల్లి పోలీసులు, గ్రామస్తులు, స్థానికుల కథనం.. మదనపల్లె నియోజకవర్గం నిమ్మనపల్లి మండలంలోని, రాచవీటి వారి పల్లి పంచాయతీ బొంతలవారిపల్లి సమీపాన ఉన్న నూరుకుప్పల కొండ, బిల్లుమాకుల గుట్టలో సుమారు 30 ఏళ్ళ వయసున్న గుర్తు తెలియని వ్యక్తి దారుణ హత్యకు గురైనట్లు స్థానికులు గుర్తించారు. సోమవారం ఉదయం అడవి దినుసులకు వెళ్లిన కొందరు మృతదేహాన్ని గుర్తించి నిమ్మనపల్లె పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వెంటనే హత్యకు గురైన అడవిలోకి చేరుకుని అర్ధనగ్నంగా అనుమానాస్పద స్థితిలో, చనిపోయి కుళ్ళి పురుగులు పట్టి ఉన్న మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం విచారణ చేపట్టిన పోలీసులు హత్య జరిగినట్లు అనుమానించి స్థానికులను ఆరా తీయగా రాచవీటి వారి పల్లి పంచాయతీ గుండ్ల బురుజు గొల్లపల్లికి సమీపాన ఉన్న క్రిస్టియన్ పేట మాలపల్లి కి చెందిన గుర్రప్ప కుమారుడు శ్రీ మల్లికార్జున 35 గా గుర్తించారు. ఇతను మొదటి భార్య వెళ్లిపోవడంతో రెండవ భార్య ను పెళ్లి చేసుకున్నాడు. ఆమె కూడా చనిపోవడంతో మదనపల్లిలోని ఓ ఇటికలు బట్టికి ట్రాక్టర్ డ్రైవర్ గా పని చేస్తూ అక్కడున్న ఓ మహిళతో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో అక్రమ సంబంధం వ్యవహారం వెలుగులోకి రావడంతో మల్లికార్జున ను పథకం ప్రకారం ప్రత్యర్థులు నూరుకుప్పలకొండ అడవిలోకి తీసుకువచ్చి మట్టుపెట్టినట్లు తెలుస్తోంది. ఇంటి నుంచి వెళ్లిన మల్లికార్జున పది రోజులైనా ఇంటికి రావలేదని కుటుంబ సభ్యులు తెలిపారు. ఇదిలా ఉండగా పోలీసులు మాత్రం అతనికి అనారోగ్యం కారణంగా ఫిట్స్ వచ్చే చనిపోయి ఉంటాడని బుతిని కుటుంబీకులతో ఫిర్యాదు తీసుకుని కేసు దర్యాప్తు చేపట్టారు. అయితే కేసు నీరు కార్చేందుకే ఇలా 35 ఏళ్ళ ఒక డ్రైవర్ కి ఫిట్స్ అనారోగ్యం అంటూ పోలీసుల కేసు తప్పుదోవ పట్టించడానికి ఇలా చేస్తున్నారని గ్రామస్తులు పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. గుండ్ల బురుజు గొల్లపల్లిలో వరుస హత్యలు కొనసాగుతున్నాయి. అక్రమ సంబంధం వ్యవహారంలో గుండ్ల బురుజు గొల్లపల్లిలో గత ఏడాది వెంకటరమణ అనే యువకుడ్ని ప్రత్యర్థులు జరపత్రాళ్ల గుట్టలో అతి దారుణంగా నరికి చంపారు. ఆ కేసులో ముద్దాయిగా ఉన్న అదే ఊరికి చెందిన రమేష్ ను మృతుడు వెంకటరమణ కుటుంబీకులు స్థానిక బెంగళూరు రోడ్డులోని వేంపల్లి మామిడి తోటలో తల నరికి వేరు చేసి ప్రతీకర హత్యను కిరాతకంగా చేశారు. బెంగళూరు రోడ్డులో హత్యకు గురైన రమేష్ హత్య కేసులో ప్రధాన భూమిక పాత్ర పోషించిన వెంకటరమణను పోలీసులు విచారించి వదిలిపెట్టేశరనే ఆరోపణలు ఉన్నాయి. ఓ పార్టీ నేతల ఒత్తిళ్ళ కారణంగా పోలీసులు ఇలా కేసు నీరు కార్చారని అందరూ చర్చించుకుంటూ ఉండగా వారం రోజుల క్రితం రమేష్ హత్య కేసులో వదిలేయబడిన వెంకటరమణ 55 ఊరికి సమీపంలోనే చెట్ల పొదల్లో ప్రియురాలు వెంకటలక్ష్మి వెంట వెళ్లి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. వెంకటరమణను ఎవరో పథకం ప్రకారం చంపారని చర్చ సాగుతూనే ఉంది. వెంకటరమణను చెట్ల పొదల్లోకి తీసుకెళ్లిన మహిళను ఇంతవరకు పోలీసులు పట్టుకోలేక పోయారు. ఆమె ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటన జరిగి వారం కూడా తిరగకనే మల్లికార్జున హత్యకు గురై అనుమానాస్పద స్థితిలో చనిపోవడాన్ని స్థానికంగా కలకలం రేపుతోంది. వరుస హత్యలుజరుగుతున్నాయానడానికి పోలీసుల వైఫల్యాలే ప్రధాన కారణమని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా కుళ్ళిపోయిన మల్లికార్జున మృతదేహానికి అడవిలోనే స్పాట్ పి యం పోలీసులు నిర్వహించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వైసిపి గెలుపునకు సచివాలయ కన్వీనర్లు గృహసారధులే కీలకం

ఎమ్మెల్యే చింతల ఉద్ఘాటన

విశాలాంధ్ర-పీలేరు: వైసీపీ గెలుపునకు సచివాలయ కన్వీనర్లు, గృహసారుధులే కీలకమని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. సోమవారం కడప రోడ్డులోని పీలేరు ఎం ఎం ఫంక్షన్ హాలులోల పీలేరు, వాల్మీకిపురం మండ లాల నియోజకవర్గ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లు, వైసీపీ మండల అధ్యక్షులు కార్యకర్తలతో అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీలేరు నియోజకవర్గ వైసిపి పరిశీలకుడు సహదేవ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం 2019 న ఆంధ్రప్రదేశ్లో 151 సీట్లు సాధించిన ఘనత మరి ఏ ఇతర పార్టీకి రాలేదని ఆ చరిత్ర ఒక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దేనని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. అదేవిధంగా అధికారంలోకి వచ్చిన వెంటనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీల కన్నా అదనపు హామీలను నవరత్నాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలలో ఎటువంటి రాజీ ప్రసక్తే లేకుండా అర్హులైన నిరుపేదలకు వారి వ్యక్తిగత ఖాతాలలో సంక్షేమ పథకాల రాయితీని కల్పించిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని ఆయన కొనియాడారు. రానున్న ఎన్నికలలో పీలేరు నియోజకవర్గంలో మరోసారి వైసీపీ హ్యాట్రిక్ ను సాధిస్తూ అలాగే రాష్ట్రవ్యాప్తంగా 175 కు 175 సీట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వచ్చేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని ఆయన ఉద్బోధించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రానున్న ఎన్నికలలో మరో మారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయ దంకా మోగించి మరోమారు అధికారం చేపట్టబోతుందని ఆ సందర్భాలలో కనివిని ఎరుగని సంక్షేమ పథకాలు ప్రవేశపెడతారని అన్నారు. ఇప్పటి నుంచే పీలేరు నియోజకవర్గంలోని సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు ప్రతి ఇంటింటికి తిరిగి వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించి వైసీపీ గెలుపు కోసం కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ అవగాహన సదస్సులో ఏపీ డీఎంసీ డైరెక్టర్ హరీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీనాథ రెడ్డి, వైసీపీ పీలేరు మండల కన్వీనర్ దండు జగన్మోహన్ రెడ్డి, జడ్పిటిసి ఏపీ రత్నశేఖర్ రెడ్డి, పీలేరు సర్పంచ్ హబీబ్ భాష, కో ఆప్షన్ సభ్యులు షఫీ, ఎంపీటీసీలు వార్డు సభ్యులు సుంకర చక్రధర్(చక్రి), ద్వారకానాథ రెడ్డి, లోకానాథ రెడ్డి,విక్టరీ వెంకట రమణారెడ్డి, శ్రీనాథరెడ్డి, శోభారాణి జైపాల్ రెడ్డి, కాలనీ చిన్న, అభిద్,షబ్బీర్, మునీర్,షాకీర్,ఉదయ్ పాల్గొన్నారు.